విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 172 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 13 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## ఇండిగో సంక్షోభం... రంగంలోకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా




అంతర్గత లోపాల కారణంగా వందలాది విమానాలను రద్దు చేసిన ఇండిగో

సంస్థ కార్యకలాపాలపై దృష్టి సారించిన డీజీసీఏ

పోటీ నిబంధనలను ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న సీసీఐ

అమరావతి : ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రంగంలోకి దిగింది. అంతర్గత లోపాల కారణంగా ఇండిగో వందలాది విమానాలను రద్దు చేయడంతో డీజీసీఏ దర్యాప్తు జరుపుతోంది.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత




ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత

ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పడిపోయినట్లు వెల్లడి

ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికం

### కుదుటపడిన 'ఇండిగో' సంక్షోభం

### శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్



శీతాకాల పొగమంచు వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమీక్ష

అమరావతి : ఇండిగో సంక్షోభం వల్ల వేల సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇండిగో సంక్షోభం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుండగా, పౌరవిమానయాన శాఖకు శీతాకాలం రూపంలో మరో సవాల్ ఎదురుకాబోతోంది. శీతాకాలంలో ఏర్పడే పొగమంచు ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడుతోంది. ఈ క్రమంలో పొగమంచు వల్ల ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి ఎయిర్?లైన్స్?తో పాటు డీజీసీఏ, ఏఏఐ, సీఐఎస్ఎఫ్ వంటి నిర్వహణ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. మిగతా..2లో

### విశాఖ నగరాలతో కాదు...

# ప్రపంచంతో పోటీ పడుతోంది

### ప్రపంచంతో పోటీ పడేలా విశాఖను అభివృద్ధి చేస్తామని హామీ

- విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన
- సుమారు రూ.1,500 కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- విశాఖను ఏపీకి ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్




అమరావతి : విశాఖపట్నం ఇప్పుడు దేశంలోని ఇతర నగరాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతోందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖను ఒక పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖలో తన శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడం చారిత్రక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం నాడు విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరును, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

**విశాఖ ఐటీ రంగంలో చారిత్రక ఘట్టం**

ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ సుమారు రూ.1500 కోట్ల పెట్టుబడితో విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించడం ఒక కొత్త టెక్ యుగానికి నాంది అని లోకేశ్ అన్నారు.

## 8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు...




- ★ సీఎం చంద్రబాబు ప్రతిపాదనకు ఒప్పుకున్న కాగ్నిజెంట్
- ★ విశాఖలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ★ సీఎం విజ్ఞప్తితో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని సీఈఓ ప్రకటన
- ★ విశాఖను టెక్నాలజీ కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం
- ★ కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ కంపెనీల కార్యకలాపాలకు శ్రీకారం
- ★ కొత్త కంపెనీల రాకతో రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు

అమరావతి : పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖపట్నం, ఇప్పుడు టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో బలమైన ఐటీ పర్యావరణ వ్యవస్థను (ఎకో సిస్టం) నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు విశాఖకు

## దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం- లేకుంటే ప్రమాదంలో కోట్లాది మంది



దేశ రాజధానితోపాటు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రం పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ఆందోళన

ఢిల్లీ : దేశంలోని ప్రధాన నగరాలన్నీ విషపూరిత గాలితో కమ్ముకున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, కోట్లాది మంది పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ సమస్య రాజకీయాలకతీతమైందని, ప్రభుత్వం మిగతా..2లో

### వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు

# పవన్ కల్యాణ్ ఘనసత్కారం

### ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ

- ★ ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత
- ★ క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ
- ★ కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు



అమరావతి : ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా మిగతా..2లో

### జన గణనకు రూ.11,718 కోట్లు

# కేటాయించిన కేంద్రం

- జన గణనకు నిధుల కేటాయిస్తూ కేంద్రమంత్రివర్గం ఆమోదం
- రూ.11,718 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గ నిర్ణయం




ఢిల్లీ : కేంద్ర కేబినెట్ 2027 జనాభా లెక్కల నిర్వహణ కోసం ?రూ.11,718 కోట్ల బడ్జెట్?ను ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్? శుక్రవారం తెలిపారు. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 2026-27ల్లో దేశవ్యాప్తంగా 2 దశల్లో జనగణన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి 2021లోనే జనగణన జరగాల్సి ఉంది. కానీ ఆనాడు కొవిడ్-19 మహమ్మారి విజృంభించడంతో జనాభా లెక్కల సేకరణను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తదుపరి జనగణన 2027లో జరుగుతుందని

### నేను కూడా సీఎం అవుతా...

## ఒక్కొక్కరి తోలు తీస్తా




- బీఆర్ఎస్ నేతలను గుంటనక్కలతో పోల్చిన కవిత
- అవినీతి చిట్టా విప్పుతానంటూ హెచ్చరిక
- తాను హరీశ్ ను విమర్శిస్తే బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని మండిపాటు

### సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ

# డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

- తెలంగాణ రైజింగ్ విజన్ అద్భుతమన్న డాక్టర్ నోరి
- లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చారిత్రాత్మక విజయమని ప్రశంస
- రేవంత్ పాలన, స్థిరత్వంపై విశ్వాసానికి ఇది నిదర్శనమని వ్యాఖ్య



హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025ను విజయవంతంగా నిర్వహించడంపై ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. ఈ సమ్మిట్ చారిత్రాత్మక విజయమని పేర్కొంటూ ఆయన ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. డీప్‌టెక్, గ్రీన్‌ఎనర్జీ, లైఫ్ సైన్సెస్ వంటి కీలక రంగాల్లో భారీగా పెట్టుబడులు రావడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సీఎం రేవంత్ పాలన, రాష్ట్రంలో నెలకొన్న స్థిరత్వం, భవిష్యత్తుపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని డాక్టర్ నోరి తన లేఖలో కొనియాడారు. ఈ పెట్టుబడులు 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌కు అద్దం పడుతున్నాయని, ప్రపంచ వేదికపై తెలంగాణ సత్తా చాటడానికి మిగతా..2లో

### టాలీవుడ్‌కు మంత్రి

## కోమటిరెడ్డి హెచ్చరిక




- పేదలపై భారం మోపలేమన్న మంత్రి
- సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లాలంటే ధరలు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి

## విశాఖ నగరాలతో కాదు...
## ప్రపంచంతో పోటీ పడుతోంది

ఈ పెట్టుబడి ద్వారా తొలుత 8 వేల మందికి, భవిష్యత్తులో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందితో తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ప్రారంభించామని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, కాగ్నిజెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మధ్య బలమైన భాగస్వామ్యానికి ఆరంభమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారిస్తుందని, తద్వారా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, మన యువత కలలకు, భవిష్యత్తుకు వేదిక అని అన్నారు.

### యువతకు పిలుపు.. చంద్రబాబు, మోదీ స్ఫూర్తి

కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని 25 ఏళ్ల యువకుల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్, విశాఖ, తెలుగు ప్రజలు గర్వపడేలా చేద్దామని అన్నారు.

## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. శుక్రవారం, శనివారం శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. రానున్న రోజుల్లో పొగమంచు పెరిగే అవకాశం ఉందని అన్నారు. శీతల గాలులు, పొగమంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఇండిగో సంక్షోభం... రంగంలోకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా

సంస్థ కార్యకలాపాలపై డీజీసీఏ దృష్టి సారించింది. ఇప్పుడు సీసీఐ కూడా రంగంలోకి దిగి, పోటీ నిబంధనలను ఇండిగో ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దేశీయ పౌర విమానయాన రంగంలో ఇండిగో దాదాపు 65 శాతం వాటాను కలిగి ఉంది. ఈ సంస్థ డిసెంబర్ 2 నుంచి వందలాది విమానాలను రద్దు చేసింది. దీంతో కొన్ని వేల మంది తమ ప్రయాణాలు రద్దై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై డీజీసీఏ దర్యాప్తు చేస్తోంది. పెద్ద ఎత్తున విమానాల రద్దుకు అతిపెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉండటమే కారణమా అనే కోణంలో సీసీఐ అంతర్గతంగా పరిశీలిస్తోంది. దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, సుమోటోగా అంశాన్ని సీసీఐ పరిశీలిస్తోందని సీనియర్ అధికారి పీటీఐకి వెల్లడించారు. విమానయాన రంగంలో ఆధిపత్య స్థానం, నిర్దిష్ట మార్గాల్లో ఆధిపత్యం, ఆధిపత్య దుర్వినియోగం వంటి అంశాలను సీసీఐ పరిశీలిస్తోందని సమాచారం. అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉండటం పోటీని ఉల్లంఘించినట్లు కాదు కానీ, ఆ ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేస్తే మాత్రం పోటీ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని సీసీఐ సంబంధిత అధికారి తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు చేసి, పోటీ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించే అవకాశం ఉంటుంది.

## సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

ఇది దోహదపడుతుందని వివరించారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఈ పెట్టుబడులు ప్రజారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో ఉపయోగపడతాయని, క్యాన్సర్ చికిత్సలో తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఒక స్టార్టప్‌గా, మానవ వనరుల అభివృద్ధికి ప్రపంచ కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అభినందించారు.

## నేను కూడా సీఎం అవుతా... ఒక్కొక్కరి తోలు తీస్తా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నేతలపైనా, బీజేపీపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తే నేతల అవినీతి చిట్టా మొత్తం విప్పుతానని, గుంటనక్కల్లాంటి వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌తో కలిసి నేను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేస్తున్నానని అంటున్నారు. అలాంటి గుంటనక్కలకు చెబుతున్నా.. నాపై అనవసరంగా దాడి చేస్తే మీ చిట్టా మొత్తం విప్పుతా. ఇది జస్ట్ టాస్ మాత్రమే, అసలైన టెస్ట్ మ్యాచ్ ముందుంది" అని కవిత వ్యాఖ్యానించారు. తాను కూడా ఏదో ఒకరోజు ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. "ఆడపిల్ల కదా అని తేలిగ్గా తీసుకుంటున్నారేమో.. ఒక్కొక్కరి తోలు తీస్తా. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ జరిపిస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూములను నివాస భూములుగా మార్చారని, ఉద్యమ సమయంలో చాలా మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించే... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు. హరీశ్ రావుపై తాను ఆరోపణలు చేస్తే... బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. తన భర్త ఫొటో చూపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## టాలీవుడ్‌కు మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక



సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.

## 8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు...

మొదటి పేజి తరువాయి

తరలివస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ ద్వారా విశాఖలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగ్నిజెంట్ సంస్థ మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించనుంది. 2033 నాటికి మూడు దశల్లో నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2026 నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ క్యాంపస్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై దృష్టి సారించనున్నారు.

### హైదరాబాద్ స్ఫూర్తితో విశాఖ అభివృద్ధి

ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, "మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లో ఐటీకి పునాదులు వేశాం. ఆ విజన్ కారణంగానే నేడు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఏఐ టెక్నాలజీలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగానే విశాఖను నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ సంస్థలో 85 శాతం మంది ఉద్యోగులు




భారతీయులే కావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఈ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులు పనిచేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

### 25 వేల ఉద్యోగాలు... సీఎం చొరవతో కీలక ప్రకటన

ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాగ్నిజెంట్ తొలుత 8 వేల ఉద్యోగాలు కల్పించాల్సి ఉంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందు సీఈఓ రవికుమార్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన చంద్రబాబు, విశాఖ యువత కోసం ఉద్యోగాల సంఖ్యను 25 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కోరికను మన్నించిన రవికుమార్, 25 వేల ఉద్యోగాలు ఇస్తామని ఇవాళ వేదికపైనే ప్రకటించారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చినట్టుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

### అభివృద్ధికి చిరునామా విశాఖ

విశాఖ నగరం అత్యుత్తమ కనెక్టివిటీ, నివాసయోగ్యమైన వాతావరణం కలిగి ఉందని సీఎం తెలిపారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరం కూడా ఇదే. 2032 నాటికి విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం," అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఐటీ కంపెనీలకు ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించడం ఒక గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు.

### ఒకే రోజు 9 సంస్థలకు శంకుస్థాపనలు

కాగ్నిజెంట్‌తో పాటు టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్, ఫ్లూయెంట్ గ్రిడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ టెక్నోసాఫ్ట్ తదితర కార్యాలయాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి అదనంగా రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటికే నగరంలో 150కి పైగా టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గూగుల్ కూడా త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుదుటపడిన 'ఇండిగో' సంక్షోభం
## శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్

మొదటి పేజి తరువాయి

ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు విమానయాన, నిర్వహణ సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. విమాన సర్వీసులపై పొగమంచు ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఎస్‌ఓపీలను అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విమానయాన కార్యకలాపాలను సజావుగా నిర్వహించాలని, రియల్? టైమ్? డేటా మార్పిడి, వార్ రూమ్ యాక్టివేషన్, కాల్ కంప్లైంట్?? వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రామ్మోహన్? తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా అసౌకర్యం కలిగితే స్పష్టమైన జవాబుదారీతనంతో వ్యవహరించాలని చెప్పారు.

ఇండిగో సంక్షోభం- రూ. 1,000 కోట్ల నష్టం!

ఇదిలా ఉండగా ఇండిగో సంక్షోభం వల్ల ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు రూ. 1,000 కోట్ల నష్టం వాటిల్లిందని 'ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని తెలిపింది. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25% తగ్గిందని వివరించింది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి నిత్యం 1.5 లక్షల ప్యాసింజర్లు ప్రయాణిస్తుంటారని, అందులో సుమారు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని పేర్కొంది. మరోవైపు ఇండిగో విమానాల రద్దు సంక్షోభానికి సంబంధించి డీజీసీఏ ఇప్పటికే చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఇండిగో స్లాట్లలో కోత విధించింది. నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లపై సస్పెన్షన్? వేటు? పడింది.

'విమానాల రద్దు ఎంతో బాధను కలిగించింది'

అంతకుముందు ఇండిగో సర్వీసుల అంతరాయంపై సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. ఇండిగో సంక్షోభం వల్ల చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ పరిశీలిస్తామని ఓ వీడియో ప్రకటనలో తెలిపారు. విమానాల రద్దు వల్ల వేలాది మంది ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లోనే చిక్కుకుపోయారని, ఇది తనకు ఎంతో బాధను కలిగించిందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీని కోసం మేనేజ్‌మెంట్‌తో కలిసి పనిచేసేందుకు, సమస్య మూలాలను గుర్తించేందుకు బయటి నుంచి సాంకేతిక నిపుణులను చేర్చుకోవాలని బోర్డు నిర్ణయించిందని మెహతా చెప్పారు.

## జన గణనకు రూ.11,718 కోట్లు కేటాయించిన కేంద్రం

మొదటి పేజి తరువాయి



కేంద్రం వెల్లడించింది. 2027 మార్చి 1ని రిఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. భారతదేశంలో 150 ఏళ్లకు పైగా జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. అందుకు సంబంధించిన రికార్డులు అన్నీ మన వద్ద ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దానికి కొనసాగింపుగా 2027 జనగణన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా చూసుకుంటే ఈ జనగణన భారత్?లో 16వది అవుతుంది. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత అయితే 8వది అవుతుంది. ఈ జనగణనలో దేశంలోని మొత్తం జనాభా, గృహాలు, సౌకర్యాలు, విద్య, ఆర్థిక కార్యకలాపాలు, వలసలు లాంటి అనేక అంశాల డేటాను సేకరించనున్నారు. వార్డు, గ్రామం, పట్టణం స్థాయిల్లో ఈ జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ఆధారంగా ఈ సెన్సెస్?-2027 జరగనుంది.

### 2 దశల్లో జనగణన

2025 జూన్? 16న విడుదల చేసిన గెజిట్ ప్రకారం, ఈ జనగణన మొత్తం 2 దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ 2026 ఏప్రిల్?- సెప్టెంబర్? మధ్య జరుగుతుంది. ఆయా రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సౌలభ్యాన్ని అనుసరించి 30 రోజుల వ్యవధిలో ఇది నిర్వహించబడుతుంది. ఈ దశలో హౌస్ లిస్టింగ్?, హౌస్ సెన్సెస్? నిర్వహిస్తారు. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈ దశలో జనాభా గణన చేస్తారు. అయితే లద్దాఖ్?, జమ్మూకశ్మీర్?, హిమాచల్?ప్రదేశ్?, ఉత్తరాఖండ్? లాంటి మంచు ప్రాంతాల్లో, అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి 2026 సెప్టెంబర్?లో జనాభా లెక్కల సేకరణ చేస్తారు.

### డిజిటల్? జనగణన

భారత్?లో మొదటిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో జన గణన చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్? తెలిపారు. మొబైల్ అప్లికేషన్స్? (ఆండ్రాయిడ్?, ఐఓఎస్?) ద్వారా డేటాను సేకరించి, దానిని మేనేజ్?మెంట్? అండ్ మానిటరింగ్ సిస్టమ్? పోర్టల్? ద్వారా రియల్ టైమ్?లో పర్యవేక్షించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు స్వయంగా ఎన్యూమరేషన్ చేసుకోవడం కోసం, హౌస్?లిస్టింగ్ కోసం ప్రత్యేక టూల్స్? (హౌస్?లిస్టింగ్ బ్లాక్? క్రియేటర్? వెబ్? మ్యాప్? టూల్?)ను కూడా ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు.

### కుల గణన కూడా అందులోనే!

ఈ జనాభా లెక్కల సేకరణలో భాగంగానే కుల గణన కూడా చేయాలని గతంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్? కమిటీ నిర్ణయించింది. అందువల్ల ఈసారి కులాల డేటాను కూడా ఎలక్ట్రానిక్? పద్ధతిలో సేకరించనున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇలా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. భారత్?లో జనగణన అనేది చాలా పెద్ద విషయం. అందుకే దీనిలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఆఫీసర్లు, సూపర్?వైజర్లు, మాస్టర్? ట్రైనర్లు సహా లక్షల మంది ఫీల్డ్? ఫంక్షనరీలు పాల్గొంటారని ఓ అంచనా. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే ఎక్కువ మంది ఉంటారు. వీరు తమ దైనందిన విద్యా బోధన కార్యకలాపాలు నిర్వహిస్తూనే, అదనంగా ఈ జనగణన కూడా చేయాల్సి ఉంటుంది. అయితే ఈ అదనపు పనికి వారికి గౌరవ వేతనం లభిస్తుంది. దేశంలో మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నారు కాబట్టి, ఈ డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ, డేటా నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నారు. కనుక వారికి తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం- లేకుంటే ప్రమాదంలో కోట్లాది మంది

మొదటి పేజి తరువాయి

- ప్రతిపక్షం కలిసి చర్చించి ఒక వ్యవస్థాత్మక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన లోక్‌సభలో పేర్కొన్నారు.

వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో!

రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన దేశంలోని చాలా పెద్ద నగరాలు ప్రాణాంతక గాలిముసుగులో జీవిస్తున్నాయి. కోట్లాది పిల్లలకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఇది రాజకీయాల అంశం కాదు. అధికారపక్షం-ప్రతిపక్షం అందరూ ఏకాభిప్రాయం కాగలిగే విషయం ఇది" అని అన్నారు.

### పద్ధతిగల ప్రణాళికను తీసుకురావాలి!

దేశంలో పెరుగుతున్న కాలుష్యంపై చర్చ నిర్వహించి, ప్రతి మెట్రో నగరానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రధాని ముందుకు రావాలని రాహుల్ సూచించారు. "ఇదొక పెద్ద సమస్య. అందరూ కలిసి పనిచేసి, తగిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో సవివర చర్చ నిర్వహించాలి. ఒకరినొకరు విమర్శించుకునే చర్చలు కాకుండా, దేశానికి ఉపయోగపడే చర్చ జరగాలి. వచ్చే ఐదేళ్లలో అయినా, పది సంవత్సరాల్లో అయినా, కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినా కనీసం సమస్య తగ్గించే దిశగా ప్రభుత్వం ఒక పద్ధతిగల ప్రణాళికను తీసుకురావాలి" అని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.



ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని పిలుపు

ఢిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%-ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

### చర్చకు సిద్ధమేనన్న కిరణ్ రిజిజు

రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రభుత్వం చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. "ప్రాధాన్యం గల అన్ని అంశాలపై చర్చించేందుకు మేం మొదటి రోజు నుంచే సిద్ధం. సభ్యులందరి సూచనలను వినడానికి, వాటిని తీసుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. నియమాలు, నిబంధనల ప్రకారం ఈ చర్చను ఎలా తీసుకెళ్లాలన్నదాన్ని పరిశీలిస్తాం" అని రిజిజు చెప్పారు.

రాహుల్?కు ప్రియాంక మద్దతు

వాయుకాలుష్యంపై పార్లమెంట్?లో విస్తృత చర్చ జరగాలని రాహుల్ గాంధీ చేసిన సూచనకు కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ మద్దతు ఇచ్చారు. "రాహుల్ పిలుపును నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నేనేకాదు అందరూ దీనికి అంగీకరిస్తారని భావిస్తున్నాను. మనమందరం దీనిపై చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వం కూడా చెప్పింది. ఏటా వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. మనం పార్లమెంట్?లో అన్ని ఇతర అంశాలను చర్చిస్తుంటాం. కనుక ఈ వాయు కాలుష్యం గురించి కూడా చర్చించాలి. ప్రభుత్వం మంచి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ముందుకు తీసుకెళ్తే అది చాలా బాగుంటుంది."

- ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ఎంపీ

దిగజారిన గాలి నాణ్యత

ఢిల్లీ-ఎన్సీఆర్‌తోపాటు పలు నగరాల్లో వాయు నాణ్యత సూచిక 300 దాటిపోవడంతో వెరీ పూర్ కేటగిరీలోకి చేరింది. పాఠశాలలు మూసివేత, బహిరంగ కార్యకలాపాల తగ్గింపు, ఆరోగ్య సమస్యల పెరుగుదల వంటి అంశాలు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర సమస్యగా మారి ఏటా శీతాకాలంలో సంక్షోభ స్థాయికి చేరుతోంది. పరిశ్రమల కాలుష్యం, వాహనాల ఉద్గారాలు, నిర్మాణ పనులు, పొలాల్లో దహనం వంటి కారణాలు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. దేశానికి మార్గదర్శకం!

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయవంతమైంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగిన ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి చిహ్నంగా నిలిచింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో విడుదలైన 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047' రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి కూడా తోడ్పడనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ ఎదగడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో దూసుకుపోతోంది..

### ఇండిగో సంక్షోభం.. ప్రపంచీకరణ, గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు

విద్య, యువతకు ఉపాధి, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, ఉద్యోగులకు భరోసా ఇలా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047తో వందేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగం పట్ల సమగ్రమైన ప్రణాళికలు అవసరం.

నోటుకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

తెలంగాణ అభివృద్ధికి గొప్ప అడుగు..

ప్రస్తుత జీఎస్‌డీపీ రూ.16.41 లక్షల కోట్ల నుండి ట్రిలియన్ దిశగా, అక్కడి నుండి 3 ట్రిలియన్ దిశగా చేరు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగాల వారీగా పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకుంది. విజన్ డాక్యుమెంట్‌లో ఈ రంగాలను ప్రభుత్వం సెక్టార్ల వారీగా విభజించింది. ఈ డాక్యుమెంట్‌ను 4 లక్షల మంది ప్రజల సూచనలు, ఐఎస్‌బీ నిపుణులు, నీతి ఆయోగ్ సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళిక రూపొందింది. పారిశ్రామికాభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మాన్యుఫ్యాక్చర్ హబ్‌లు, ఏరోస్పేస్, సెమికండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్స్, లైఫ్ సైన్స్, రేడియల్ హైవేలు, విద్యుత్తు వాహనాల తయారీ అంటూ జిల్లాల వారీ సమతుల్య అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు యువతకు ఉన్నతస్థాయి ఉద్యోగాల కోసం మానవ పెట్టుబడి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ రూపొందించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రూ.5,75,000 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదరడం తెలంగాణ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తూ ప్రభుత్వం నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ఈ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మారింది. ఐటీ రంగంలో ప్రముఖ కంపెనీలతో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, పర్యాటకం, ఫార్మా, ఆటోమొబైల్, డేటా సెంటర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందుకొచ్చాయి.వందేమాతరంపై.. చర్చ ఇలా జరగాల్సింది

## ఘనంగా మున్సిపల్ ఇంచార్జ్
# దుష్యంత్ రెడ్డి47వ జన్మదిన వేడుకలు
### కేక్ కట్ చేసిన నూర్ భాషా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు



పులివెందులకదిలించే **వార్త డిసెంబర్ 12 :** పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలను జిల్లా వైకాపా సంయుక్త కార్యదర్శి నూరుల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నూర్భాష సంఘ అధ్యక్షుడు ఓతూరు రసూల్, కృష్ణపాటి గంగిరెడ్డి లు హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుశాంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రమణారెడ్డి, కనకా,ఎస్టి నాయకుడు అంజన్నప్ప, వాసు, సంపత్,ఖాదురు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పాదయాత్రకు వైఎస్ జగన్ సంఘీభావం
### జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభమైన అయ్యప్ప మహా పాదయాత్ర



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** మహా పాదయాత్ర స్వాములకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంఘీ భావం తెలిపారు. అయ్యప్ప మహా పాదయాత్ర చేపట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి గురు స్వామి కి ఫోన్ ద్వారా మహా పాదయాత్ర విశేషాలు, యోగ క్షేమాలు కనుక్కున్నారు.. అయ్యప్ప మహా పాద యాత్ర విజయవంతంగా సాగి శబరిమలై చేరుకోవడంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి బండి శ్రీనివాసులరెడ్డి స్వామి కి అభినందనలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా దాసరి భానుప్రకాష్



పులివెందుల,**కదిలించే వార్త డిసెంబర్ 12 :** కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పులివెందులకు చెందిన బీజేపీ సాంస్కృతిక శాఖ రాష్ట్ర కన్వీనర్ దాసరి భానుప్రకాష్ నియామకమయ్యారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 13 జిల్లాలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేయగా అందులో బీజేపీకి కడప జిల్లాను కేటాయించగా భారతీయ జనతా పార్టీలో గత పది సంవత్సరాలుగా కీలకంగా వ్యవహరిస్తూ పార్టీలో తనదైన ముద్ర భానుప్రకాష్ వేసుకు న్నారు. బీజేపీలో చురుకుగా ఉంటూ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో ఆయనకు ఈ పదవి దక్కినట్లు తెలుస్తోంది. ఈసందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ తనను కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీలు ఏర్పాటు చేయాలి
### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి




పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కష్టపడి పనిచేసేవారిని వార్డు కమిటీల్లో నియమించాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు సుజాత థియేటర్ సమీపంలో 17 వ వార్డ్, రంగాపురం మధు, భాస్కర్ రెడ్డి, బాబు, రాజేశ్వరి ల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు కమిటీ ఎన్నిక కార్య క్రమం చేపట్టారు ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ వార్డు స్థాయి నుల డి. పార్టీని పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేస్తున్న కమిటీలలో పార్టీ పట్ల విధేయత ఉన్న వారిని ఎం చేయాలని సూచించారు. కమిటీ సభ్యులకు ఏ కష్టం వచ్చినా పార్టీ అధిష్టానం అండగా ఉంటుంది ని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, ఓ రసూల్, చంద్రమౌళి, కనక కోడిగుడ్ల సంపత్ సాయి వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం పై జాతీయ
# అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి
### మృతుల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియా ప్రభుత్వం ఇవ్వాలి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు యాత్రికులు ముట్టివాద పడడం పై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతోమాట్లాడుతూ ఈ బస్సు ప్రమాదం ఘటన మనసును కలిసి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. గాయపడిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు.

## ఘనంగా సెమి గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు
### ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయఅధ్యక్షుడు, చైర్మన్



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** పులివెందుల పట్టణంలో ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోసెమీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ , మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం ముందస్తుగాక్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ప్రకాశం, ఏపీడి సమస్త వారు పాస్టర్ ప్రశాంత్, దేవరాజ్, కృప రాజ్ , డేవిడ్ రాజ్, క్రాంతి రాజు ,అశోక్ , ఉదయ్ కిరణ్ , అశోక్ తరుణ్ ,విజయ్ ప్రకాష్, రాజ్ ,డీజే మణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించాలి
### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్



లింగాల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** లింగాల లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అక్కడి గృహాలను పరిశీలించి దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం జరిగినది. యం.ఎల్.హెచ్.పి/ సి.హెచ్.ఓ లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ గారు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా కల్పిస్తూ, డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్:ఖాజా మౌనిద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని, వాడని వస్తులను కుండలు, ప్లాస్టిక్ సామానులు, డబ్బాలు వంటి వస్తువులను ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో లింగాల వైద్యాకారి డాక్టర్: ప్రసన్న కుమార్, డాక్టర్: గౌతమి. పి.హెచ్.ఎన్ కుసుమ కుమారి పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
### టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఆదేశానుసారం బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల కాసినాయన మండలంలో ఉన్నటువంటి కొన్ని బూతులకు అబ్జర్వర్గా కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి నియమించడం జరిగింది. పార్టీ ఆదేశానుసారం పోరుమామిళ్ల కాశీనాయన మండలాలలో ఉన్నటువంటి కొన్ని బూతులు పరిశీలించి బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు తో కలిసి గ్రామ కమిటీ మెంబర్లతో ఆ బూత్ కు సంబంధించినటువంటి విషయాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఏవైనా చిన్న చిన్న సమస్యలు కార్యకర్తల మధ్య ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించుకొని గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా కలిసికట్టుగా పనిచేసే బద్వేల్ నియోజకవర్గం పూర్వ వైభవం తీసుకురావాలని అక్కడున్నటువంటి బూత్ కన్వీనర్లను గ్రామ కమిటీ అధ్యక్షులను పార్టీ నాయకులను కార్యకర్తల తో కలిసి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ యూత్ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది

## వైస్సార్సీపీ గ్రామ పార్టీ నూతన కమిటీల నియామకం



వేములకదిలించే **వార్త డిసెంబర్ 12 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి సూచనల మేరకు వేముల మండల పరిధిలోని కనంకింద కొట్టాల పంచాయతీ వైస్సార్సీపీ గ్రామ పార్టీ నూతన కమిటీల నియామకం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైసిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పిటిసి కోగటం భయపు రెడ్డి, వేముల ఎంపిపి చల్ల గంగాదేవి వెంకటనారాయణ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మరక శివ కృష్ణా రెడ్డి యాదవ్,సర్పంచ్ రంగనాథ,లక్ష్మి శెట్టి,శ్రీనివాసులు,సుబ్బయ్య, పెద్ద పుల్లయ్య,మధు మోహన్ రెడ్డి,ఐటీ విభాగం సుభాష్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు,మహిళలు, హాజరై కమిటీ నియామకాలు చేపడుతూ, పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని సంకల్పంతో మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సైనికుడిలా పని చేసి వైసిపి విజయం సాధించాలని సూచించారు.ఈ కార్యకర్తలు, అభిమానులు మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ.
### యువసేవాతత్పరుడు దుష్యంత్ రెడ్డి
### వైయస్ మనోహర్ రెడ్డి




పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** వైయస్సార్సీపి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బైపాస్ రోడ్డులోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తల సమక్షంలో మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ తదితరులు దుష్యంత్ జన్మదిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు, దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు దుష్యంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లింగాల మండల వైఎస్ఆర్సిపి నాయకుడు అంబకపల్లె క్రిష్టిపాటి గంగిరెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులు 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, అవయవాలులేని వికలాంగులకు చేయూతనిచ్చిన క్రిష్టిపాటి గంగిరెడ్డిని వైయస్ మనోహర్ రెడ్డి ఇతర నాయకులు అభినందించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, లింగాల మండల నాయకులు అంబకపల్లి బాబు రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, భాకరాపురం రాజా, లక్ష్మీప్రసన్న, చంద్రమౌళి, ఇతర నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, చాగలేటి భాస్కర్, బ్యాటరీ ప్రసాద్, వాల్మీకి బాలుడు, కనక, శ్రీరాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్
# సెక్రటరీగా కొంగనపల్లి విజయ్ కుమార్
### ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తా



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీగా కొంగనపల్లి విజయ్ కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయ్ కుమార్ , గండి దేవస్థానం చైర్మన్ తేజ, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, సోపాల వీర, రవి, మురళి, వెంకటసుబ్బయ్య, సాయి,లుఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను కలిసి దుష్యాల్వాతో గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైయస్ మనోహర్ రెడ్డి కి, వైయస్ మదన్మోహన్ రెడ్డికి, దుష్యంత్ రెడ్డి కి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తాను అన్నారు. జరగబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తా అన్నారు. అధికార పార్టీ తప్పులను చూపుతూ సోషల్ మీడియాలో దుమ్ము ఎత్తిపోస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నాగ శేఖర్, హరి, బలిజ సంఘీయులు,తదితరులు పాల్గొన్నారు.

## పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో
## ఘనంగా చవ్వాదుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు
### అంధుల ఆశ్రమంలో అన్నదానం, కేక్ కటింగ్





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** పులివెందుల పట్టణ పరిధిలో శ్రీనివాస థియేటర్ వద్ద ఉన్న అంధుల ఆశ్రమంలో పులివెందుల యువ నాయకులు చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం పులివెందల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి,అంధులకు స్వీట్స్, భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైయస్ మనోహర్ రెడ్డి , చైర్మెన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప ల చేతుల మీదుగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్స్ ను, భోజనాన్ని అంధులకు అందజేశారు, ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, స్నేహశీలి, మంచికి మారుపేరుగా, మహెూన్నత వ్యక్తిత్వం గల మానవతామూర్తిగా, సేవాతత్పరుడిగా, ఎందరో నిరుపేదలు, అనాథలు, అభాగ్యులు, వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న మన అభిమాన నాయకుడు, శ్రీచవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా, ఆయన ఆ దేవుని చల్లని దీవెనలతో, పులివెందుల ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు దుష్యంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అని,. ఈ కార్యక్రమంలో,ఓ రసూల్, చంద్రమౌళి, ఫైర్ రామకృష్ణ,కనక గంగాధర్, రాయుడు, సాక్షి శ్రీను, చెర్లోపల్లి శ్రీను ,లక్ష్మి రెడ్డి, బాబు,గంగరాజు, భాస్కర్ రెడ్డి,విజయ్,ప్రశాంత్, భరత్, లతీఫ్, ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



లింగాల **కదిలించే వార్త డిసెంబర్ 12 :** పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా లింగాల మండలం ఇప్పట్ల దగ్గర ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ నందు దుష్యంత్ రెడ్డి అభిమానులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం దుష్యంతి రెడ్డి అభిమానులు అంబకపల్లె గ్రామస్తులైన కిష్టపాటి గంగిరెడ్డి , బుర్ర చెన్నకేశవ , సాయి, పవన్ రెడ్డి ,మరియు డిష్ వెంకట్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా వృద్ధులకు వడ్డించారు. ఈ సందర్భంగా దుష్యంత్ రెడ్డి రెడ్డి అభిమానులు మాట్లాడుతూ దుష్యంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ పులివెందులకు ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని, రానున్న కాలంలో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుని వేడుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నివాసులు దుష్యంత్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఖర్చు పెడితేనే కుర్చీ బహాటంగానే
# చర్చించుకుంటున్న ప్రజలు



ఆత్మకూర్/ **కదిలించే వార్త డిసెంబర్ 12 :** నువ్వు ఎన్నన్నా చెప్పన్నా అభ్యర్థి గుణగణాలు 50% మిగతా 50 %శాతం డబ్బు పంచకుంటే గెలవడం కష్టమే అన్న అని గ్రామస్తులు బహాటంగానే చర్చించుకుంటున్నారు. దీంతో అభ్యర్థులు డబ్బు వేట లో పడ్డట్టు తెలుస్తుంది. బంధువుల ,స్నేహితుల వద్ద నేనే గెలుస్తా అంటూ అప్పులు చేస్తూ ఓటర్లకు సరుకు సామాన్లు చేరవేరుస్తున్నారు. గతంలో ఎన్నికల సందర్భాలలో డబ్బుతో సంబంధం లేకుండా ఏదో కొంతమందికి మధ్య సరఫరా చేసే పరిస్థితి ఉండేది. కానీ నేడు పల్లెల్లో ఉన్నత వర్గాలు సైతం మాకు మద్యం, డబ్బులు అందలేదని ప్రశ్నించే రోజులు వచ్చాయని అభ్యర్థులు వాపోతున్నారు.

### ఎవరిని నొప్పించని ఓటర్లు

ఎన్నికల ఫలితం ఎలా ఉంటుందోననే తమ దగ్గరికి వచ్చే సర్పంచ్ అభ్యర్థులందరికీ అన్నా మా ఓటు మీకే వేస్తాం మీరేం కంగారు పడకండి అంటూ మీరే గెలుస్తారంటూ భరోసా ఇస్తూ న్నారు. చివరికి ఎవరికి ఓటు వేస్తారని అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి ఈ క్రమంలో పలు గ్రామాల్లో ఊరి అభివృద్ధి కోసం కృషి చేస్తామని అభ్యర్థులు వాగ్దానాలు చేస్తున్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను
# గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యం
### ఎమ్మెల్యే రేవూరి తోనే పరకాల అభివృద్ధి
### - పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్




- ఆత్మకూర్ **కదిలించే వార్త డిసెంబర్ 12 :** గ్రామ పంచాయితీలు ఆదర్శంగా అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ సర్పంచులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో విలేకరుల సమావేశంలో యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటేనే రాష్ట్ర నిధులు,ఎమ్మెల్యే కోట నిధులు పుష్కలంగా వస్తాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లి ఓట్లను అడగాలని పిలుపునిచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తోనే నియోజకవర్గంలోని గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి జరుగుతాయని అన్నారు.అలాగే చదువుకున్న యువతి యువకులకు ఉపాధి శిక్షణతో పాటు ఉద్యోగాలు కల్పించే విధంగా భరోసానిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని కొనియాడారు. టిఆర్ఎస్ గత పది సంవత్సరాల్లో జరిగిన దోపిడీని దౌర్జన్యాలను ప్రజలకు తెలియజేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేస్తే బూడిదలో పోసిన పన్నీరుల మిగిలిపోతాయి అన్నారు.పరకాల నియోజకవర్గ ప్రజలు,యువకులు, మేధావులు,ఉద్యోగులు ఒకసారి ఆలోచించి అధికార పార్టీ కాంగ్రెస్ సర్పంచిని గెలిపించుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాలు కళకళలాడుతాయన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో కంప చెట్లు తొలగింపు



వేంపల్లె **కదిలించే వార్త డిసెంబర్ 12 :** స్థానిక మదీనాపురంలో ఉన్న ముస్లిం స్మశాన వాటికలో ఉన్న కంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. గత కొద్ది రోజులు నుండి మదీనాపురం స్మశాన వాటిలో కంప చెట్లు ఉండడంతో ముస్లిం మైనార్టీలకు చెందిన శవాలను పూడ్చేందుకు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వేంపల్లెకు చెందిన టిడిపి నేత మొడొండు గౌస్ బాబా సొంత నిధులతో ఇస్మాయిల్ పనులు చేపట్టడం జరిగింది. స్మశాన వాటికలో ఉన్న పెద్ద పెద్ద కంప చెట్లను జెసిబితో తొలగించి శవాలు పూడ్చుకొనేందుకు స్థలాన్ని చదును చేయడం జరిగింది. స్మశాన వాటిలో కంప చెట్లను తొలగించడంతో పక్కిర్ పల్లె, మదీనాపురంకు చెందిన ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటికను శుభ్రం చేసేందుకు ఏ ఒక్కరూ ముందుకు రాక పోవడంతో స్మశాన వాటిక స్థలంలో కంప చెట్లు పెరిగి పోవడం జరిగిందని అ ప్రాంత ప్రజలు తెలిపారు. మొడొండు గౌస్ బాబా ముందుకు వచ్చి తన సొంత నిధులు ఖర్చు చేయడం సంతోషంగా ఉందని అ ప్రాంత వాసులు తెలిపారు. ఇంటి వద్ద ఎంత శుభ్రంగా పెట్టుకొంటామో అంతే శుభ్రంగా స్మశాన వాటిక స్థలాన్ని కూడ పెట్టుకోవాలనే ఉద్దేశంతో కంప చెట్లను తొలగించినట్లు టిడిపి నేత మొడొండు గౌస్ బాబా చెప్పారు. తనకు తొచిన సహాయం చేయాలనే భావనతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఇస్మాయిల్, జిలాన్, పఠాన్, రంజాన్, షేక్ బాబా లు పాల్గొన్నారు.

# ఘనంగా కోడూరు రాజేంద్రారెడ్డి (యు.ఎస్.ఎ) జన్మదిన వేడుకలు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న దానం కార్యక్రమం

మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి






కమలాపురంకదిలించే వార్త డిసెంబర్ 12 : దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని వైఎస్సార్సీపీ యువ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన స్నేహితుడ కోడూరు రాజేంద్రారెడ్డి (యు.ఎస్.ఎ)జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని స్నేహితులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. అందుకే ప్రతి ఏటా తన ప్రియ మిత్రుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. ఇందులో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని, వారి స్నేహం చిరకాలం కొనసాగాలని అభిలషించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తన మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయస్థాన రాజశేఖర ఇచ్చిన ప్రభుత్వాలు అమలు చేయకపోవడం అన్యాయం డీఎంకే ప్రభుత్వం అభ్యంతరం

తిరుపతి కుండ్రం ఆలయ శిఖరం పై దీపం వెలిగించడంపై

డీఎంకే ప్రభుత్వం అభ్యంతరం

హిందూ మనోభావాలు దెబ్బతీస్తున్న డీఎంకే ప్రభుత్వం

హిందూ మనోభావాలు దెబ్బతీస్తున్న డీఎంకే ప్రభుత్వం



తిరుపతి కదిలించే వార్త డిసెంబర్ 12 : తమిళనాడు రాష్ట్రంలోని తిరుపరగుండ్రం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో కొండపైన హిందువులు అనగా వెలిగిస్తున్న దీపాన్ని తమిళనాడు డిఎంకె ప్రభుత్వం వెలిగించకూడదని ఆంక్షలు విధించడం హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనని హిందూ సంఘాలు ఘోషిస్తున్నాయి ఆ సంఘ నాయకులు శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు తిరుపర కుండ్రం కొండపై జై ముస్లిం హిందువుల కు సంబంధించి ఆరాధ స్థలాలు ఉన్నాయి నాటి బ్రిటిష్ ప్రభుత్వం దీపం వెలిగించరాదని ఆంక్షలు విధించింది. అయితే స్వామినాథన్ అనే న్యాయవాది సుప్రీంకోర్టులో దీపం హిందువులు వెలిగించుకోవచ్చు అని తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. దీనిని ప్రతి హిందువు ఖండించాలని ఆ సంఘం నాయకులు మీడియా ముందు వెల్లడించారు. పవన్ కళ్యాణ్ ఈ విషయంలో స్పందించడం జరిగిందని వారు హర్షం ప్రకటించారు. కేవలం కోట్ల రాజకీయాలతో హిందువుల మనోభావాలు దెబ్బతిస్తున్నారని వారు తీవ్ర స్థాయిలో మండిపెట్టారు. ప్రతి హిందువు ఈ విషయంలో స్పందించాలని వాళ్ల పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో స్వామినాథన్ రామ్ కుమార్ రామనాథన్ తదితరులు పాల్గొన్నారు

# 14న జరిగే పటేల్ మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేద్దాం

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ పిలుపు



తిరుపతి కదిలించే వార్త డిసెంబర్ 12 : భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా వారి సేవలను గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా నందు అటల్ బిహారీ వాజ్పేయి కాంసె విగ్రహం ఏర్పాటు చేయాలన్న సంకల్పతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథంలో చేపడుతున్న అటల్ మోదీ సూపర్ పాలన యాత్రను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 14వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక రేణిగుంట నేషనల్ హైవే మర్రికుంట సర్కిల్ వద్ద విగ్రహ ఆవిష్కరణ అలాగే బహిరంగ సభ కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు అలాగే కోటమ నాయకులు పెద్ద ఎత్తున హాజరుకానునట్టు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

# టీటీడీ ప్రతిష్టను దిగజార్చింది వైసీపీ శ్రేణులే

రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి

యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్




తిరుపతి కదిలించే వార్త డిసెంబర్ 12 : ఎంతో పవిత్రమైన ప్రతిష్టాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చింది వైసిపి పాలన పాలనలోనే, అలాగే రాష్ట్రంలో అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తోంది గతంలో ఎన్టీ రామారావు ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు పాలనలోనేనని రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ వల్ల నర్సింహా యాదవ్ పేర్కొన్నారు తిరుపతి ప్రెస్ క్లబ్లో శుక్రవారం సాయంత్రం మిఠాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమలలో ఇటీవల చోటు చేసుకున్న లడ్డు కల్తీ పరకామని తదితర విషయాలలో కోర్టు లో కేసు జరుగుతోందని విచారణలో ఎవరి దోసలైన శిక్షలు తప్పు అని ఆయన తెలిపారు. పరకామణి కేసులో రవికుమార్ మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం వెనక ఎవరి హస్తముందో కూడా తెలుసునని అది కరుణాకర్ రెడ్డి వెరైటీ చేయాలని కోరారు. ధర్మారెడ్డి సిసి సురేష్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు అంతర్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలలో బిఆర్ నాయుడు ఒక నిర్దిష్టమైన నిర్ణయాత్మకమైన కార్యక్రమాలు చేపడుతూ శ్రీవారి భక్తులకు సేవలు అందిస్తున్నారని వారిని కూడా విమర్శించడం తగదన్నారు. అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి నిధులు సేకరణలో కూడా జగన్మోహన్ రెడ్డి విమర్శించడం తగదన్నారు. కరుణాకర్ రెడ్డి పదేపదే మీడియా ముందుకు వచ్చి ఎందుకు మాట్లాడుతున్నారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల పైన వైసీపీలో దాడులు జరిగిన విషయం అందరికి తెలుసునన్నారు కొండపైన దర్శనం విషయాలలో తలారి వ్యవస్థ వైసిపి పాలన లోనే సాగింది అన్నారు. నాడు నేడు తిరుమల పవిత్రతను ప్రతిష్టను కాపాడుతున్నది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు

# లింగాల గ్రామంలో వైయస్సార్సీపి కమిటీల ఏర్పాటు



లింగాల కదిలించే వార్త డిసెంబర్ 12 : పులివెందుల నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటుకు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలులి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు గ్రామలలో పండుగ వాతావరణం మొదలయినది. ఈ కార్యాచరణ మరింత దూకుడుగా జరగాలని లింగాల మండల వైఎస్ఆర్సిపి మండల కన్వినర్ బాబురెడ్డి తెలిపారు అనంతరంలి లిరైతు విభాగం అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. లింగాల గ్రామంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీల ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారులి.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచుకుంటే కూటమికి అధోగతే

గుజరాత్ మోడల్ కాదు- గుజరాత్ కోర్టు తీర్పును అమలు చేయండి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి



తిరుపతి కదిలించే వార్త డిసెంబర్ 12 : సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ వద్ద అంగన్వాడీల ధర్నా వేల సంఖ్యలో హాజరైన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు రాష్ట్రవ్యాప్తంగా బాలింతలు, చిన్నపిల్లలకు, పేద గర్భిణీలకు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు తమ వంతు సేవలు అందిస్తున్నాయని, అయినా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే 2023 డిసెంబర్ 12వ తేదీన 42 రోజులపాటు చేసిన సమ్మె కారణంగా గత ప్రభుత్వానికి ఏ గతి పట్టిందో, సమస్యలు పరిష్కరించుకుంటే కూటమి ప్రభుత్వానికి అధోగతేనని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి హెచ్చరించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేలాదిమంది అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు హాజరై నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె. నాగరాజమ్మ, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు గుడ్లూరు భారతి అధ్యత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలోను వేతనాలు పెంచడంలోనూ తీవ్ర నిర్లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం చూపుతోందని, తక్షణం ఈ వైఖరి మార్చుకుని వేతనాలు పెంచకుంటే కూటమి పార్టీలకు రాబోయేది గడ్డు కాలమేనని అన్నారు. 2023 డిసెంబర్లో నిర్వహించిన 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఎంతోమంది బలిదానాలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని, రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరింత ముందడుగు వేసి లేబర్ కోడ్ లపై తీర్మానం చేసిందన్నారు. 8 గంటల పని విధానం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయని, ఇప్పుడు 13 గంటలు పనిచేయాలని, కనీస వేతనం రూ.178 రూపాయలుగా ఇచ్చేట్టుగా లేబర్ కోడ్ ద్వారా తెలుస్తుందన్నారు. కేంద్రంలో మౌనంగా ఉండే మోడీ విచ్ఛిన్నమైన పనులు చేసేస్తుంటాడని, గుజరాత్ మోడల్స్, గుజరాత్ స్టైల్స్, వందే భారత్ ఎక్స్ప్రెస్ అంటూ ఉదరగొట్టే మోడీ, రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యమైన నేపథ్యంలో గుజరాత్ లోని అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్లకు అక్కడి హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్లకు రూ.24,800, హెల్పర్లకు రూ.20,400 ఇవ్వాలని ఆదేశించిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం పెంపుదల చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే నిరంతర పోరాటాలకు సన్నద్ధం కాక తప్పదని, అంగన్వాడీ కార్యకర్తలతో పెట్టుకుంటే గత ప్రభుత్వానికి ఏ విధమైన పరాభవం ఎదురయిందో కూటమి ప్రభుత్వం అలాంటి అనుభవాన్ని చవిచూడక తప్పదన్నారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచుతూ, 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ, అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హెల్పర్ల పదోన్నతిలో రాజకీయ జోక్యాలు ఎక్కువ కావడంతో ప్రమోషన్లు రావడం లేదన్నారు. పది యాప్ లు తీసేసి ఒకే ఒక యాప్ ఇవ్వాలని, ఎస్ఆర్ఎస్సి రద్దు చేయాలని, గ్రాట్యూటీ అమలకు గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రీస్కూలును బలోపేతం చేస్తూ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండేలా ప్రభుత్వం నుండి జీవో విడుదల చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం పూట ఇచ్చే స్నాక్స్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 3362 అంగన్వాడీ సెంటర్లను అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల డిమాండ్ల సాధనకై చేపట్టిన నిరసన ధర్నా కారణంగా మూసి వేయడం జరిగిందని, హామీల అమలు కోసం 6362 మంది జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ కు తరలివచ్చారన్నారు. రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వకపోతే అంగన్వాడీల సత్తా చూపుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ యాప్ మాత్రమే వినియోగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన యాప్ తీసేసి ఒకే ఒక యాప్ ఉండేలా చూడాలన్నారు. స్కీం వర్కర్లకు జీతాలు పెంచాలని, డిమాండ్ల సాధన కోసం నిరంతర పోరాటానికి వెనుకాడబోమన్నారు. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు గుడ్లూరు భారతి, ఏఐటీసీ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ మాట్లాడుతూ 2023 లో నిర్వహించిన సమ్మె కారణంగా 7 డిమాండ్లను సాధించుకుందామని, మిగిలిన 12 డిమాండ్లు కూటమి ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకై రాష్ట్రంలోని 26 జిల్లాలలో నేడు అంగన్వాడీ సెంటర్లను మూసేసి అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల డిమాండ్ల సాధనకై కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులను కలిసి వినతి పత్రాన్ని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం సిఐటియు గౌరవ అధ్యక్షులు ప్రసాదరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి మునిరాజా, ఏర్పేడు సిఐటియు కార్యదర్శి కరీముల్లా, కెవిబి పురం మండల సిఐటియు కార్యదర్శి నాగరాజు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, తిరుపతి పట్టణ కార్యదర్శి ఎన్ డి రవి, జిల్లా కార్యదర్శి సర్దార్ శివకుమార్, వేల సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయండి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోండి

గెలుపు ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి పరికి రమేష్ బాబు

గూడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి.



ఆత్మకూర్ /కదిలించే వార్త డిసెంబర్ 12 : రాష్ట్రంలోని రెండో విడత సాధారణ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలందరూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేసి ,గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆత్మకూర్, గూడెప్పాహాడ్ పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో ఎంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వం లో గ్రామాలు అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు అందరు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాల్సిన సమయం వచ్చింది

సభావత్ వికాస్ రాజ్

ఇంచెంచెరువుపల్లి రాజకీయాల్లో "మార్పు" నినాదం.





వెంకటాపూర్ కదిలించే వార్త డిసెంబర్ 12 : వెంకటాపూర్ మండలం ములుగు జిల్లా ఇంచెంచెరువుపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో సభావత్ వికాస్ రాజ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి, గ్రామ రాజకీయాల్లో "మార్పు" అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. సంవత్సరాలుగా గ్రామ రాజకీయాలు పార్టీల చుట్టూ తిరుగుతూ, యువత ఆశలు, అభివృద్ధి ఆకాంక్షలు పక్కన పడిపోయాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావడమే ఏకైక మార్గం అని స్పష్టం చేశారు. తనకు ఉన్న స్థిరమైన ఉద్యోగానికి రాజీనామా చేసి, పూర్తిస్థాయిలో గ్రామ సేవకు అంకిత మవడం ఆయన రాజకీయ ప్రవేశానికి బలమైన ఉదాహరణగా నిలుస్తోంది. గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన అనుభవంతో, గ్రామ సమస్యలు కాగితాలపై కాకుండా నేలమీద ఎలా ఉంటాయో తనకు బాగా తెలుసని ఆయన తెలిపారు. గ్రామ యువత నుంచి వికాస్ రాజ్ కి విశేష మద్దతు లభిస్తోంది. యువతను కేవలం ఓటర్లుగా కాకుండా, గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా మార్చడమే తన లక్ష్యం అని ఆయన అన్నారు. వికాస్ రాజ్ ప్రకటించిన మేనిఫెస్టోలో 25%-%30 కీలక అభివృద్ధి అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా: విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో యువతకు అవకాశాలు పారదర్శక పాలన, అవినీతి లేని గ్రామ పంచాయతీ క్రీడా మైదానాలు, నైపుణ్య శిక్షణ కేంద్రాలు మహిళలు, రైతులు, వృద్ధులకు ప్రత్యేక ప్రాధాన్యం ప్రతి రూపాయికి లెక్క చెప్పే పాలన విధానం "ఇది పార్టీల మధ్య పోటీ కాదు గ్రామ భవిష్యత్తు కోసం పోరాటం" అని అన్నారు. కులాలు, వర్గాలు, రాజకీయాల పేరుతో విడిపోయిన గ్రామాన్ని మళ్లీ ఒక కుటుంబంలా ఏకతాటిపైకి తీసుకురావడమే తన లక్ష్యం అని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావడం వల్లే కొత్త ఆలోచనలు, వేగవంతమైన అభివృద్ధి,బాధ్యతాయుత పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఇంచెంచెరువు పల్లిలో ఈసారి జరిగేది ఎన్నిక కాదు మార్పుకు ఆరంభం అని గ్రామ ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

# శ్రీసిటీ పరిశ్రమల సామాజిక బాధ్యత కార్యక్రమాలు.

-చెరివి, నాగనందాపురం పాఠశాలలకు క్రీడా పరికరాలు పంపిణీ.

-జిల్లా అగ్నిమాపకశాఖకు 6 పోర్టబుల్ జనరేటర్లు వితరణ.



శ్రీసిటీకదిలించే వార్త డిసెంబర్ 12 : శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపనీస్ కంపెనీస్ గ్రూప్ , టి హెచ్ కె పరిశ్రమల తమ కార్పొరేట్ సామాజిక భాద్యత చర్యల్లో భాగంగా శుక్రవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. సత్యవేడు మండలం చెరివి, వరదయ్యపాళెం మండలం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జపనీస్ కంపెనీస్ గ్రూప్ రూ. 2 లక్షల విలువైన క్రీడా పరికరాలు అందచేసింది. ఇందులో చిన్న పిల్లలు ఆరుబయట ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, స్వింగ్, సీసా వున్నాయి. ఈ కార్యక్రమంలో జపనీస్ కంపెనీస్ గ్రూప్ ప్రతినిధులు తకేషి ఒగావా (మియామా ఎలక్ట్రిక్ ఇండియా), మగోషి (ఆల్ఫ్సేక్), తోమిటా (ఐసాన్), ఉచిదా (డైకి అల్యూమినియం), కొమోరి (డైకి అల్యూమినియం), రాజీవ్ (ఐఎంఓపి) హాజరై విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఆటల్లో పాల్గొన్నారు.మరో కార్యక్రమంలో ప్రకృతి విపత్తుల సమయాల్లో విద్యుత్ లైట్లకు వినియోగించే రూ. 3.5 లక్షల విలువైన 6 మినీ జనరేటర్లను టి హెచ్ కె పరిశ్రమ జిల్లా అగ్నిమాపకశాఖకు పంపిణీ చేసింది. శ్రీసిటీ ఫైర్ స్టేషన్ ఆవరణలో టి హెచ్ కె డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మకొటొ సాడో, హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ పురుషోత్తమన్ చేతుల మీదుగా జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్యకు జనరేటర్లను లాంఛనంగా అందచేశారు.



ఈ కార్యక్రమంలో సత్యవేడు అగ్నిమాపక అధికారి రాజయ్య, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ రమేష్, టి హెచ్ కె మరియు శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.జపనీస్ కంపెనీస్ (గ్రూప్ ), టి హెచ్ కె సీఎస్సార్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. అలాగే పలు విపత్తుల సమయాలలోను శ్రీసిటీ పరిశ్రమలు తమ వంతు మద్దతును తెలియచేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు నోటీసులు ఇవ్వండి

బి.పీ.ఎస్. ఎల్.ఆర్.ఎస్. పై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి.

కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త/ డిసెంబర్ 12 : నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు నోటీసులు ఇచ్చి, బి.పీ.ఎస్. ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలపై భవన యజమానులకు మరింతగా అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్ మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు బి.పీ.ఎస్. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఎల్.టి.పీ. ల (లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్) తో శుక్రవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సవరించుకోవడానికి ఇచ్చిన బి.పీ.ఎస్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు తక్కువగా వస్తున్నాయని తెలిపారు బిపిఎస్ వలన కలిగే ప్రయోజనాలను ఎల్.టి.పీ.లు భవన యజమానులకు తెలపాలని అన్నారు భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు మీ నుండే వస్తాయి కాబట్టి ఎల్.టి.పీ. దరఖాస్తు ఎక్కువ వచ్చేలా చూడాలని తెలిపారు ఎవరైనా అదనపు అంతస్థులు నిర్మించదలిస్తే టిడిఆర్ బాండ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు ఆగష్టు 31 తరువాత అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో డిసిపి ఖాన్ ఏసీపీ లు మూర్తి పార్వతి ప్రియ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు టీపీవో లు మధు వంశి సంతోష్ ఎల్.టి.పీ. లు పాల్గొన్నారు

# స్క్రబ్ టైపస్ వ్యాధి ప్రబలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

వైసిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి,

వైయస్సార్ టియుసి నగర అధ్యక్షులు నాగరాజు




కడప కదిలించే వార్త/ డిసెంబర్ 12 : స్క్రబ్ టైఫస్ ప్రబలుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దీనిపట్ల అవగాహన కలిగి ఉండాలని వైసీపీ వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ నాగార్జునరెడ్డి, వైయస్సార్ టి యు సి నగర అధ్యక్షులు నాగరాజు లు తెలిపారు. శుక్రవారం వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ సమస్య రాష్ట్రంలో విస్తరిస్తున్న తరుణంలో అవగాహన కల్పించాలని మీడియా ముందుకు రావడం జరిగిందన్నారు. చిగర్ మైట్ అనేటువంటి ఒక నల్లిని పోలినటువంటి ఒక రకమైన కీటకం ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. తలనొప్పి, ఒళ్ల నొప్పులతో సమస్య ప్రారంభమవుతుందన్నారు. ప్రాణాపాయం ఉన్నటువంటి ప్రమాదకరమైనటువంటి ఈ వ్యాధి శరీరంలో ఉన్నటువంటి అవయవాలు అన్నిటిని దెబ్బతీస్తుందన్నారు. ఊపిరితిత్తుల్లో నిమోనియాను క్రియేట్ చేయడం, గుండెని ఇన్ఫెక్షన్ క్రియేట్ చేసి మయో కార్డైటిస్ అనే ప్రమాదకరమైనటువంటి జబ్బులు క్రియేట్ చేయడం జరుగుతుందన్నారు. కిడ్నీలు ఫెయిల్ అయ్యే విధంగా చేయడంతోపాటు మెదడుకు వ్యాప్తి చెంది ఎన్సెఫ్ లైటిస్ అనేటువంటి మెదడు వ్యాపి వ్యాధిని కలిగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రక్తంలో రక్త కణాలు తగ్గించి రక్తం డిఐసి అనే ఒక ప్రమాదకరమైనటువంటి జబ్బుకు కారకం అవుతుందన్నారు. ఇదేమి కొత్తగా వచ్చిన వ్యాధి కాదని, ఎప్పటినుంచో ఉందన్నారు. అడవి ప్రాంతాలు దగ్గరగా ఉండే ఈ సమస్య ఎందుకు మన రాష్ట్రమంతా ఇది అన్ని ప్రాంతాల్లో స్ప్రెడ్ అయిపోయిందన్నారు. అందరికీ మందులు అవైలబిలిటీ ఉండేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యమే మా పార్టీ అభిమతమని, ప్రజా ఆరోగ్యమే మాకు ముఖ్యం కాబట్టి మా సలహాలు స్వీకరించి తగిన విధంగా రియాక్ట్ అయ్యి ఆరోగ్య మైనటువంటి సలహాలు సూచనలు ఇచ్చి ఇంకా ముందుకు తీసుకుపోయేందుకు కూడా మేము మా వంతు సహకారం అందిస్తామని ఆయన వివరించారు.

# సివిల్ సప్లై రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ నియామకం



కడప కదిలించే వార్త/ డిసెంబర్ 12 : కడప శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు పోలిట్ సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి సహకారంతో రాష్ట్ర అధినాయకత్వం ఆశీస్సులతో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ డైరెక్టర్ గా చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించిన సీఎం చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కడప ఎమ్మెల్యే, విప్ మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## తనపై వ్యక్తిగత ద్వేషం తోనే ఇలా చేశారు

### మేయర్ పాక సురేష్



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** తన ఎదుగుదలను చూడలేక కొంతమంది వ్యక్తులు కడపలో బ్యానర్లు వేశారని, తనపై వ్యక్తిగత ద్వేషంతోనే ఇలా చేశారని భావిస్తున్నట్లు కడప నగర మేయర్ పాకా సురేష్ తెలిపారు. నగర పాలక సంస్థలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. తాను మేయర్గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అజ్ఞాత వ్యక్తులు కడప నగరంలోని ఓ కూడలి తనను విమర్శిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన నేను మేయర్ స్థానానికి చేరుకోవడాన్ని గిట్టని వారు తమ ఆక్రోశాన్ని వెల్లగట్టలేక ఫెక్సీ రూపంలో చూపారని భావిస్తున్నామన్నారు. తాను పదవిలో కొనసాగే మూడు నెలల కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం, నగరాభివృద్ధి విషయంగా తోడ్పాటు అందించాలని కోరుతున్నామన్నారు. కడప కార్పొరేషన్లో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో తన ప్రత్యేకత చూపించాలన్న ఉద్దేశ్యంలో మేయర్ స్థానాన్ని అధిష్ఠించానని తెలిపారు. ఫ్లెక్సీలో తమ తల్లి సుమారు లక్ష రూపాయలమేర ఇంటి పన్ను బకాయి ఉన్నారని పేర్కొన్నారన్నారు. అయితే ఇందుకు సంబంధించి బలమైన కారణముందన్నారు. కడప కార్పొరేషన్ పరిధిలో 20 వేల ఇళ్లకు ఏడీపీసర్వే పేరుతో పన్ను పెంచే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్పొరేషన్ అధికారుల అత్యుత్సాహమే ఇందుకు కారణమన్నారు. ఈ విషయంగా తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బకాయిలపై స్పష్టత లేకుండా ముందుకు సాగడంపై తమ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. తాను కార్పొరేటర్గా ఎప్పుడూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నామన్నారు. వ్యక్తిగత కక్షతోనే అజ్ఞాత వ్యక్తులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని భావిస్తున్నామని ఆయన తెలిపారు.

## రెండు నెలల్లో ఈట్ స్ట్రీట్ ను అందుబాటులోకి తెస్తాం

### కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** తిరుపతిలో ఈట్ స్ట్రీట్ పనులు అన్ని రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు ఈట్ స్ట్రీట్ ప్లాన్ వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థులు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లోని షాపులను వేలం (ఆక్షన్) ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. వెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు

## దుబాయ్ క్రిస్మస్ సంబరాలకు ఎలమంచిలి ప్రవీణ్ కు ఆహ్వానం



తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** యూఏఈ దేశంలోని దుబాయ్ నందు ఈరోజు నాలుగు గంటలకు జరిగే క్రిస్మస్ సంబరాలకు నన్ను ఆహ్వానించడం చాలా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం మాట్లాడుతూ క్రిస్మస్ సంబరాలలో భాగంగా యోహోవా షాలోమ్ ప్రార్థన మందిరం స్త్రీల క్రిస్మస్ ఆరాధన కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా బిషప్స్ కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మా ఆహ్వానం మేరకు ఇక్కడికి రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆ చర్చి పాస్టర్ రెవరెండ్ సంపద రావు ఆడిదల మరియు పాస్టర్ నల్లి మోహనరావు డిసెంబర్ 14వ తేదీ ఆదివారం 12 గంటల నుండి రెండున్నర గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నదని,అనంతరం గ్రాండ్ ఎక్సెల్సి యర్ హోటల్ నందు విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే రోజు అనగా 14-12- 2025 మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు యూఏఈ దేశంలోని దుబాయ్ కెరీర బిల్డింగ్ నందు గల ఫెయిత్ ఫుల్ గాస్పెల్ కరామ చర్చ్ నందు ముఖ్య ప్రసంగీకులుగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ గారిని ఆ చర్చి పాస్టర్ సరేలే యేసు మరియు సిస్టర్ మేరీ జ్యోతి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బ్రదర్ ప్రవీణ్ చే దేవుని సంగీతం ఉంటుందని తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీల శామ్యూల్ మాట్లాడుతూ 12 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలు



పులివెందుల, **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలను రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ లు హాజరై ఏర్పాటుచేసిన కేకను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుష్యంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శీను, రవి కుమార్, కలందర్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్షణ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** వై యస్ జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా రక్షణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన రక్షణ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్, చైతల్య. ఈ సందర్భంగా వారు తెలుపుతూ వై యస్ ఫ్యామిలీ సహకారం తో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ నేర్పిస్తున్నామని ఆసక్తి గల మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు అర్హత లు పదవతరగతి పాస్ లేదా ఫెయిల్. శిక్షణ ఇచ్చు స్థలము వై వీ స్ట్రీట్ లోని అలకనంద టైలరింగ్ సెంటర్ నందు మూడునెలలు శిక్షణ పూర్తి ఐన తర్వాత ఉచితం గా కుట్టు మిషన్ అందజేయబడును అని తెలిపారు.

## మేయర్ పాకా సురేష్ ను సత్కరించిన తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** నూతన మేయర్ గా ఎన్నికైన పాకా సురేష్ ను తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శాలువా, పూలమాలలు వేసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నగరశాఖ అధ్యక్షులు, కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవ అధ్యక్షులు గోవిందు నాగరాజు మాట్లాడుతూ చేనేత సామాజిక వర్గానికి చెందిన పాకా సురేష్ మేయర్ గా ఎన్నిక కావడం యావత్ చేనేత సామాజిక వర్గానికి దక్కిన ఘనత అని కొనియాడారు. నగర ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చేనేత కులాల సాధక, బాధలు తెలిసిన వ్యక్తిగా చేనేత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి పల్లా మురళీ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చౌడం సూరిబాబు, మోతుకూరి సుబ్బరాయుడు,గౌరవ అధ్యక్షులు పల్లా బాలచౌడన్న, సుంకర రామచంద్రుడు, బండి కృష్ణయ్య, బొలిశెట్టి వెంకటస్వామి, వెలిగండ్ల సుబ్బరాయుడు, టేకూరి పుష్పంగద, దోండ్ల వెంకటరమణ, ఉమ్మడిశెట్టి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** అభివృద్ధి సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని,కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై ఉండాలన్నారు. కూటమి కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమంను విజయవంతం చేయాలి



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమంను ఆరోగ్య సిబ్బంది విజయవంతం చేయాలని వైద్యాధికారులు డా.సుభాషిణి, డా.పృథ్వి కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 0 నుండి 5 సం లోపు పిల్లలను 5345 గుర్తించినట్లు చెప్పారు. పోలియో చుక్కలు వేసేందుకు 51 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 204 మందిని బూత్ స్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 3 ప్రాంతాలను హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించినట్లు చెప్పారు. పిల్లలకు అంగవైకల్యం రాకుండా ఉండేందుకు రెండు పోలియో చుక్కలను వేయించాలని చెప్పారు. ఈశిక్షణ కార్యక్రమంలో డాక్టర్ శాంతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా, రూట్ సూపర్ వైజర్లు, సిహెచ్ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## ఎర్రిపల్లెగ్రామంలో కోర్ కమిటీల సమావేశం



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా పార్టీ గ్రామ అనుబంధ విభాగాల కోర్ కమిటీ పర్యవేక్షణ సమావేశం ఎర్రిపల్లె గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకుల ,కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి గ్రామల అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్మన్నారు. రాబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సన్నద్ధమై ఉండాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు వాటి ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసు ఇన్స్పెక్టర్ కె. సుజాత



వరంగల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్. లైసెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని టు వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించడం, ఫోర్ వీలర్ వాహనదారులు సీటుబెల్ట్ తప్పని సరిగా ధరిస్తూ ఉండాలని మద్యం సేవించి వాహనం నడపకూడదు. అదే విధంగా లైసెన్స్ లేని వారు, మైనర్లు వాహనాలు నడప కూడ దని స్పష్టం చేశారు. వాహనాలకు సరిగా నంబర్ ప్లేట్లు ఉండేలా వాహన యజమానులు చూసుకోవాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాల పై సరైన అవగాహన కలిగి ఉండి వాటిని పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఇట్టి విషయాలను తల్లి తండ్రులకు, పెద్దలకు చెప్పాలని విద్యార్థులు అన్ని రంగాల్లో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆమె ప్రోత్సహించారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేస్తూ, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ బోధనా సిబ్బంది సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్షపాత ధోరణితో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం...

### రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డా. కుంచం వెంకట సుబ్బారెడ్డి



కడప**కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** రాయలసీమ ప్రజలను మోసం, దగా చేస్తూ నమ్మించి ఓట్లు దండుకొని రాయలసీమకు రావాల్సినటువంటి పెట్టుబడులు పరిశ్రమలు వైజాగ్ ఆంధ్ర ప్రాంతాలకు తరలిస్తూ కూటమి ప్రభుత్వం రాయలసీమకు తీరని అన్యాయం చేస్తుందని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రజానీకానికి తీరని కలతగా ఉంది రాయలసీమ ప్రజలందరూ ఈ కూటమి ప్రభుత్వం పక్షపాత ధోరణి వ్యవహరిస్తూ ఉన్నదని ప్రజలు మండిపడుతున్నారు . కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలకు మేలు చేయకపోయినా ఒకరికి ఒకరు ప్రశంసించుకుంటూ, సొంత డబ్బాలు కొట్టుకుంటూ, కేవలం పేపర్లకు మీడియాకే ప్రచార ఆర్భాటాలు చేసుకుంటూ ఉన్నాయని ప్రశ్నించారు. కింది స్థాయిలో ప్రజలను పట్టించుకున్న పాపాన లేదు ఈరోజు విద్య వైద్యం వ్యవసాయం నిరుద్యోగ సమస్య పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రాయలసీమ ప్రజానీకం అల్లాడి ఆకులు మేస్తోంది. ఇటు రైతాంగ సమస్యలతో నిరుద్యోగ సమస్యలతో రాయలసీమను ఆత్మహత్యలకు నిలయమయ్యేటట్లుగా చేస్తూ ఉంది. ఈ కూటమి ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాల పరిపాలనలో రాయలసీమకు ఎంత నిధులు ఇచ్చారు. ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఎన్ని పరిశ్రమలు తెచ్చారు. కూటం ప్రభుత్వంకు రాయలసీమ అంటే ఎందుకు ఇంత చిన్న చూపు అనే విషయం మాకు స్పష్టంగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈరోజు విశాఖపట్నం కోస్తా అమరావతి ప్రాంతాలకు నిధులు వెళ్ళిపోతున్నాయి. ప్రధాన కార్యాలయాలు కూడా వెళ్లిపోతున్నాయి. రాయలసీమలో రాళ్లు మాత్రమే మిగులుతున్నాయి. ఓ ప్రజా ప్రతినిధులారా ఇలా చేస్తే రాయలసీమ ప్రజలు మీకు తగిన గుణపాఠం తొందరలోనే చెప్తారు. రాయలసీమ ప్రజలకు మద్దతుగా రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ గట్టిగా పోరాటం చేస్తుంది . ఇక మాటలు లేవు. పోరాటాలు తప్ప మన రాష్ట్ర అభివృద్ధి మా ప్రాంత అభివృద్ధిని మేమే బాగు చేసుకునేటువంటి మార్గాన్ని ఆలోచించుకుంటాం దయచేసి సహకరించండి అంటే మా రాష్ట్రాన్ని మాకు ఇవ్వండి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నాను. మాకు ప్రత్యేక నిధులు ఇవ్వండి మాకు ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయండి అంతా అనే అభివృద్ధి తో పాటు ప్రత్యేక సీమగా ప్రకటించాలని తెలిపారు.

## జోయాలుక్కాస్ లో ప్రారంభించిన బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** కడప నగరంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జోయలుకాస్ షో రూమ్ లో శుక్రవారం బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ను ప్రారంభించారు. ఈనెల 12వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఈ డైమండ్ జ్యువెలరీ షో ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కడప నగర వాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రదర్శనలో వజ్రాల ఆభరణాలలో హస్తకళ, చక్కదనం, ఆవిష్కరణల మరపురాని కలకు వేదికయింది. విలాసవంతమైన వివాహ సెట్ల నుండి ఆధునిక, దైనందిన మెరుపుల వరక సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే డిజైన్లు అందుబాటులోకి తెచ్చారు . ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకమైన సృష్టి, ఈ ప్రదర్శన పరిమిత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జోయాలుక్కాస్ మాట్లాడుతూ"బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల ఆభరణాల శాశ్వత ఆకర్షణకు, డిజైన్లో పరిపూర్ణత పట్ల మనకున్న మక్కువకు చిహ్నమని పేర్కొన్నారు. మా ప్రయాణంలో కడపకు ప్రత్యేక స్థానం ఉండడమే గాక. పండుగ సీజన్లో నిర్వహించే ఈ ప్రదర్శన, అందం, వ్యక్తిత్వం, నైపుణ్యాన్ని ఉత్తమంగా ప్రతిబింబించే డిజైన్లను కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శన కాలంలో రూ. 1 లక్ష అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలను కొనుగోలు చేసే వినియోగదారులు ప్రతి కొనుగోలుతో ఉచిత బంగారు నాణెం అందుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసులు, లక్ష్మి రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ప్రచారంలో ఎమ్మెల్యే రేవూరి

### నడికూడ మండలంలో కాంగ్రెస్ శ్రేణుల దూకుడు.




పరకాల/నడికూడ **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచార వేగాన్ని మరింత పెంచాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వరుసగా పలు గ్రామాల్లో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కౌకొండ గ్రామంలో మోర్తాల కళ్యాణి రాజు, ముస్తాలపల్లిలో కసుబోజుల వేణు చారి, చర్లపల్లిలో రావుల పద్మ, నార్లాపూర్లో పెద్దబోయిన రవీందర్కు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను సంప్రదించారు.వరికోల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మంద రజిత శరత్కుమార్ గెలుపు కోసం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్యతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. స్థానిక అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రేవూరి పిలుపునిచ్చారు.

## పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### చల్లా ధర్మారెడ్డి



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం కామారెడ్డిపల్లి, వెల్లంపల్లి, పోచారం, అలియాబాద్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల వారిగా నియమించిన ఇంచార్జులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటరుని కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను వివరించాలని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ చేసిన అభివృద్ధికి ప్రజలకు గుర్తుచేయాలి. గత రెండేళ్లలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సాదారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడ అమలుచేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకోసం వస్తె నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటువేయకుంటే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆపేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. వారి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని ప్రజలకు అండగా ఎల్లప్పుడూ బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్దిచెప్పాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కమిటీలే కీలకం




తొండూరు, **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మార్గదర్శకత్వంలో గ్రామ గ్రామాన కమిటీల ఏర్పాటు వేగం పెంచుకుంది. శుక్రవారం అగడూరు, ఊడవగండ్ల గ్రామాల్లో కొత్త గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పునర్వ్యవస్థీకరణ ప్రక్రియకు మరింత ఊపిరి వచ్చింది. ఈ సమావేశాలకు తొండూరు మండల వైసీపీ కన్వీనర్లు, ఎంపీపీలు, సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను ఉత్సాహభరితంగా మార్చారు. గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించడం, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు సులభంగా చేరవేయడం, పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఇంటికీ చేరేలా చేయడం కమిటీల ప్రధాన లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి తెలిపారు. గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా వైసీపీ మరోసారి గ్రామాల్లో బలోపేత దిశగా కీలక అడుగులు వేస్తోందని నేతలు అభిప్రాయపడుతున్నారు.

# నేటి అటల్-మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయండి.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులు...బొమ్మన విజయ్



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** భారతరత్న మాజీ దేశ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భాన్ని పురష్కరించుకుని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాదవ్ నేతృత్వంలో రాష్ట్రంలో ఈనెల 11 నుండి అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్ర తలపెట్టిన సంగతి తెలిసిందే అని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ పేర్కొన్నారు. అందులో భాగంయాత్రను విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతోపాటుగా కూటమి సర్కార్లో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ, జనసేన నాయకులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్తానిక ఎన్జీఓ కాలనీలోని బీజేపీ జిల్లా కార్యాలయ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సుయాత్ర రాక సందర్భం గా శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు నగర వినాయక్నగర్ నుండి బిల్డప్. మరియాపురం, సర్కిల్, సంధ్య సర్కిల్ మీదుగా నగర యర్రముక్కపల్లె రాజీన్మార్గ్ రోడ్డు మధ్యలో నూతనంగా ఏర్పాటు చేసిన అటల్బారీ వాజ్పేయి విగ్రహం ఆవిష్కరణ సభాస్థలి వరకూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. సరిగ్గా 4 గంటలకు విగ్రహావిష్కరణ అనంతరం అక్కడే భారీ బహిరంగ సభ జరుగనుందన్నారు. కావున నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# ఆర్ఎస్ఎఎస్టీఎఫ్

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష రూ3 లక్షల జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** తిరుపతి కోర్టులో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష రూ 3లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ శ్రీ జె కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 05/2017 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా కరకంబాడీ బీటు పరిధిలో అరెస్టయ్యారు వీరు తమిళనాడు తిరువన్నామలై జిల్లా కు చెందిన వెల్లయ్యన్ శివాజీ మోహన్ శంకర్ కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ 3లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ తెలిపారు ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి**కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిద్దటమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన చెప్పారు శుక్రవారం ఉదయం 11వ డివిజన్ లోని అర్బన్ సెంటర్ లో మెప్మా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న సఖీ సురక్ష హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నదని రాష్ట్రవ్యాప్తంగా ఏడాదిలో 35ఏళ్లు పైబడిన లక్ష మంది మహిళలకు వైద్య పరీక్షలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు మహిళలకు ఇంటి వద్దే ఆధునిక యంత్ర సామగ్రితో వైద్య పరీక్షలు సఖీ సురక్ష ద్వారా చేస్తారని ఆయన తెలిపారు డ్వాక్రా మహిళలు అందురూ వైద్య పరీక్షలు చేసుకోవాలని ఆయన కోరారు అవసరమైన వారికి ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ రాష్ట్ర చైర్మన్ సుగుణమ్మ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ డిప్యూటీ కమిషనర్ అమరయ్య మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి జె ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ మెప్మా ద్వారా నిర్వహిస్తున్న సఖి సురక్ష స్క్రీనింగ్ టెస్ట్ లు ప్రతి మహిళ చేయించుకోవాలని తెలిపారు గంగమ్మ గుడి దగ్గర సరస్వతి కమ్యూనిటీ ప్రజల కు అందుబాటులో ఈ క్యాంప్ లు పెట్టడం సంతోషకరం తెలిపారు ప్రభుత్వ లక్ష్యం మహిళ లకు మంచి ఆరోగ్యం ఉండాలన్నదే అన్నారు10వేల రూపాయల విలువ చేసే పరీక్షలు చేస్తున్నారని అందరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీఎంఎం లు కృష్ణవేణి సోము సిఓ లు జయరాం ఆర్పిలు హెచ్ఆర్పి లు పాల్గొన్నారు

# గ్రంథాలయాలకు తిరిగి పూర్వ వైభవం కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్. దాసరి భానుప్రకాష్



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** వైసీపీ పాలనలో నిరాధరణకు గురైన గ్రంథాలయాలకు తిరిగి పూర్వవైభవం కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భానుప్రకాష్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో కాలనీలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి వంగళ శశిభూషణరెడ్డితో కలిసి మాట్లాడారు. విద్యావేత్తగా కాలం వెల్లదీస్తున్న తాను గత 2017లో రాజకీయరంగంలో సేవలందిం చాలని వంగళ శశిభూషణ్ రెడ్డి బీజేపీ తీర్థం ఇప్పించారన్నారు. నాటి నుండి సామాన్య కార్యకర్తగా సేవలందించానన్నారు. కాగా తన సేవలు మెచ్చి పార్టీ రాష్ట్ర నాయకత్వంతో పాటుగా జిల్లాయాత్రను విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతోపాటుగా కూటమి సర్కార్లో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ, జనసేన నాయకులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్తానిక ఎన్జీఓ కాలనీలోని బీజేపీ జిల్లా కార్యాలయ ఆ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సుయాత్ర రాక సందర్భం శనివారం మధ్యాహ్నం 3-30 గంటలకు నగర వినాయకనగర్ నుండి బిల్డప్. మరియాపురం, సర్కిల్, సంధ్య సర్కిల్ మీదుగా నగర యర్రముక్కపల్లె రాజీన్మార్గ్ రోడ్డు మధ్యలో నూతనంగా ఏర్పాటుచేసిన అటల్బారీ వాజ్పేయి విగ్రహం ఆవిష్కరణ సభాస్థలి వరకూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. సరిగ్గా 4 గంటలకు విగ్రహావిష్కరణ అనంతరం అక్కడే భారీ బహిరంగ సభ జరుగనుందన్నారు. కావున నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. దేశానికి మార్గదర్శకం!




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయవంతమైంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగిన ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి చిహ్నంగా నిలిచింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో విడుదల్కైన 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047' రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి కూడా తోడ్పడనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ ఎదగడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో దూసుకుపోతోంది.. విద్య, యువతకు ఉపాధి, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, ఉద్యోగులకు భరోసా ఇలా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్లో ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047తో వందేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాన్ని నిర్ధేశించుకుంది. 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగం పట్ల సమగ్రమైన ప్రణాళికలు అవసరం.

## తెలంగాణ అభివృద్ధికి గొప్ప అడుగు..

ప్రస్తుత జీఎస్డీపీ రూ.16.41 లక్షల కోట్ల నుండి ట్రిలియన్ దిశగా, అక్కడి నుండి 3 ట్రిలియన్ దిశగా చేరు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగాల వారీగా పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకుంది. విజన్ డాక్యుమెంట్లో ఈ రంగాలను ప్రభుత్వం సెక్టార్ల వారీగా విభజించింది. ఈ డాక్యుమెంట్ను 4 లక్షల మంది ప్రజల సూచనలు, ఐఎస్బీ నిపుణులు, నీతి అయోగ్ సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళిక రూపొందింది. పారిశ్రామికాభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మాన్యుఫ్యాక్చర్ హబ్‌లు, ఏరోస్పేస్, సెమికండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్స్, లైఫ్ సైన్స్, రేడియల్ హైవేలు, విద్యుత్తు వాహనాల తయారీ అంటూ జిల్లాల వారీ సమతుల్య అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు యువతకు ఉన్నతస్థాయి ఉద్యోగాల కోసం మానవ పెట్టుబడి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ రూపొందించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్లో రూ.5,75,000 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదరడం తెలంగాణ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తూ ప్రభుత్వం నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ఈ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మారింది. ఐటీ రంగంలో ప్రముఖ కంపెనీలతో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, పర్యాటకం, ఫార్మా, ఆటోమొబైల్, డేటా సెంటర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందుకొచ్చాయి.

## పర్యావరణానికి ప్రాధాన్యత..

ఈ ఫ్యూచర్ సిటీలో వేల కోట్ల పెట్టుబడులతో పాటు ఎన్నో వేల ఉద్యోగ అవకాశాలు ఉండనున్నాయి. అలాగే ప్రభుత్వం ఈ సిటీలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు పర్యావరణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ కార్బన్ రహిత ప్రాంతంగా రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇక వ్యవసాయంలో అధికోత్పత్తి, ఆహార ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రైతు సంఘాలు, గిడ్డంగులు, మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారు. దాంతో పాటు సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1 లక్ష కోట్ల రుణాలు, 60 ఏళ్ల వారికి ఆరోగ్యం అందుతుంది. ఇక ప్రజారోగ్యానికి రూ.30,000 కోట్లు కేటాయించనున్నారు. మరోవైపు విద్యా వ్యవస్థలో అప్రెంటిషిప్ విధానం తీసుకొచ్చి తెలంగాణ స్కిల్ మిషన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో యువతకు అవకాశాలు మెరుగుపర్చేందుకు విజన్ డాక్యుమెంట్లో ప్రాధాన్యతిచ్చారు.

## తెలంగాణ అన్‌స్టాపబుల్‌గా మారడం ఖాయం!

ఈ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ కేంద్రకంగా జరిగిన ప్పటికీ హైదరాబాద్ సాంకేతిక కేంద్రంగా మారుతూ పరిసర జిల్లాలకు కూడా విస్తరిస్తోంది. అభివృద్ధిని కేవలం గ్రేటర్‌కు మాత్రమే పరిమితం చేయకుండా జహీరాబాద్, నిజామాబాద్, కాకతీయ టెక్స్‌టైల్ పార్క్, కొడంగల్ క్లస్టర్లతో ప్రాంతీయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, అధికారుల కృషితో ఈ సమ్మిట్ విజయవంతంగా ముగిసి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రాంగణాన్ని సందర్శించడానికి ప్రభుత్వం మూడు రోజుల పాటు అవకాశం కల్పించింది. గ్లోబల్ సమ్మిట్‌కు ఊహించిన దానికంటే భారీ స్పందన రావడంతో తెలంగాణ 'అన్‌స్టాపబుల్', 'అన్‌బీటబుల్'గా మారడం ఖాయం. తెలంగాణ ప్రభుత్వ సంకల్పం, ప్రజల సహకారంతో వికసిత్ భారత్‌కు తెలంగాణ మార్గదర్శకంగా నిలుస్తుంది.

# గుత్తాధిపత్యంతోనే దుష్ఫలితం



భారత్‌లోని అతిపెద్ద విమానయానరంగ సంస్థ ఇండిగో వందల సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో దేశంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. వేల మంది ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్ కలిగిన భారత్‌లో రెండు కంపెనీల గుత్తాధిపత్యం వల్ల జరిగే అనర్థాలను ఈ ఘటన బహిర్గతం చేసింది. భారత దేశీయ విమానయాన మార్కెట్‌లో ఇండిగోకు 65 శాతం వాటా ఉన్నది. ఆకాశయానం చేయాలన్న వేలాది మంది కలను కొన్నేండ్లుగా ఈ సంస్థ సాకారం చేస్తున్నది. సమయపాలన, అతితక్కువ టిక్కెట్ ధరలతో మొన్నటివరకు భారత విమానయానానికి ఇండిగో కేరాఫ్‌గా నిలిచింది. అయితే, ఈ పరిస్థితి గత వారం తలకిందులైంది. పైలట్ల పని గంటలకు సంబంధించి డీజీసీఏ తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం కొత్త షెడ్యూల్‌ను రూపొందించడంలో ఇండిగో విఫలమవడంతో పైలట్ల కొరత ఏర్పడి సుమారు 2 వేల విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. తత్ఫలితంగా వేల మంది ప్రయాణికుల ప్రణాళికలు తారుమారయ్యాయి. భారత విమానయాన రంగంలో ఎన్నడూ లేని విధంగా లగేజ్ బ్యాగులతో నిండిపోయిన టెర్మినల్ల ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోటెత్తాయి. భారత విమానయాన రంగానికి అత్యంత కీలక సమయంలో ఇండిగో సంస్థలో ఇలాంటి సమస్య ఉత్పన్నమైంది. భారత మార్కెట్‌లో 27 శాతం షేర్ ఉన్న ఎయిర్ ఇండియాపై కొన్నేండ్లుగా పాత విమానాలు, నాసిరకం సేవల విషయంలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. జూన్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 260 మంది ప్రయాణికులు మరణించాక ఆ సంస్థపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. రాబోయే రోజుల్లో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటుందని ఇండిగో చెప్తున్నప్పటికీ, ఒకే సంస్థపై అతిగా ఆధారపడటం ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేసింది. అంతేకాదు, ఇండిగో నిజంగా వైఫల్యాలను తట్టుకునేంత పెద్దదా? అనే ప్రశ్న ఈ సందర్భంగా ఉత్పన్నమవుతున్నది. ఈ సంక్షోభం నేపథ్యంలో కేంద్రం వెంటనే రంగంలోకి దిగి పైలట్ల డ్యూటీ నిబంధనలను సడలించింది. ఈ నేపథ్యంలో ఒక చిన్న ఆపరేషనల్ వైఫల్యం మొత్తం వ్యవస్థను ప్రమాదంలో పడేసే స్థాయికి ఇండిగో ఎదిగిందని స్టార్ ఎయిర్ కన్సల్టింగ్ సంస్థ చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. 'ఇండిగో లేదా ఎయిర్ ఇండియా ఏదైనా సమస్యలో చిక్కుకుంటే భారత విమానయాన రంగంలో అల్లకల్లోలం తప్పదు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం జెట్ ఫ్యూయల్ పన్నులను తగ్గించి, సంస్థల మధ్య పోటీని ప్రోత్సహించాలి' అని ఆయన సూచించారు. ఆస్ట్రేలియా, కెనడా వంటి పలు దేశాల్లో ద్వంద్వాధిపత్యం నడుస్తున్నది. చైనాలో మూడు ప్రభుత్వరంగ విమానయాన సంస్థలు, పలు ప్రైవేట్ సంస్థలున్నాయి. వాస్తవ అర్థంలో చూసుకుంటే భారత విమానయాన మార్కెట్‌లో ద్వంద్వాధిపత్యం ఉందని చెప్పలేం కానీ, ఇండిగో, ఎయిర్ ఇండియా కలిపి 92 శాతం మార్కెట్ వాటాతో అలాంటి పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ఈ రెండు సంస్థల గుత్తాధిపత్యం అసలు సమస్యగా మారుతున్నది. అంతేకాదు, దేశంలో చిన్న చిన్న నగరాలు, పట్టణాలను అనుసంధానం చేసే అనేక మార్గాల్లో ఇండిగో గుత్తాధిపత్యం కొనసాగుతున్నది. ఏ రంగంలోనైనా సరే ఒకటి, లేదా రెండు కంపెనీల గుత్తాధిపత్యం ఉన్న దేశం అభివృద్ధి చెందదని ఒకప్పటి చౌకైన విమానయాన సంస్థ ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకుడు జీఆర్ గోపీనాథ్ 'ఎకనామిక్ టైమ్స్' పత్రికకు రాసిన వ్యాసంలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయాల విస్తరణ, ఆపరేషన్ నిబంధనలను సరళతరం చేయడం లాంటి చర్యలు చేపట్టినప్పటికీ, దేశంలో కొన్ని సంస్థలే నిలదొక్కుకున్నాయి. అధిక పన్నులు, తీవ్రమైన పోటీ కారణంగా కింగ్‌ఫిషర్, జెట్ ఎయిర్‌వేస్, గో ఫస్ట్ తదితర సంస్థలు మూతబడ్డాయి. ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఎయిర్‌లైన్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా భారత విమానరంగానికి సంబంధించి తమ ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలను ప్రధాని మోదీ వివరించారు. అయితే, ఆయన ఆశయాలు నెరవేరడమనేది ఇండిగో, ఎయిర్ ఇండియా విజయంపైనే ఆధారపడి ఉన్నది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ నివేదిక ప్రకారం.. 2024లో భారత్‌లో 17.4 కోట్ల మంది విమానయానం చేశారు. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 10 శాతం ఎక్కువ. 2006లో రాకేశ్ గంగ్వాల్, రాహుల్ భాటియా స్థాపించిన ఇండిగో సంస్థ అనతికాలంలోనే భారత్‌లో అతిపెద్ద విమానయాన సంస్థగా ఎదిగింది. ఇండిగో వద్ద ప్రస్తుతం 400కి పైగా విమానాలున్నాయి. 2 వేలకు పైగా రూట్లలో విమానాలను నడిపే ఆ సంస్థ ప్రతి రోజు సుమారు 3.80 లక్షల మందిని గమ్యస్థానాలకు చేరుస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో 9 బిలియన్ డాలర్ల ఆదాయం, 807 మిలియన్ డాలర్ల లాభాలు గడించిన ఇండిగో భారత మార్కెట్‌ను శాసిస్తున్నది. అయితే, ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో ఆ సంస్థ ఆదాయానికి గండిపడే అవకాశం ఉన్నది. సమయపాలనే తమ అతిపెద్ద బలమని ఇండిగో మొదటినుంచీ ప్రచారం చేసుకుంటున్నది. జూలైలో ఇండిగో 91.4 శాతం సగటు సమయపాలనను నమోదు చేసింది. కానీ, డిసెంబర్ 5 నాటికి ఇది 3.7 శాతానికి పడిపోయింది. ఆదాయ నష్టాలను పక్కనపెడితే, సంస్థ ప్రతిష్ఠ దెబ్బతినడమే ఇండిగోకు అతిపెద్ద నష్టమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల




చంద్రగిరి**కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** చంద్రగిరి మండలంలో హెల్మెట్ ధారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు జిల్లాలో రోడ్డు భద్రతను బలోపేతం చేసే దిశగా చంద్రగిరి మండల పరిధిలో ద్విచక్ర వాహనదారుల కోసం హెల్మెట్ అవగాహన సదస్సులు చేపట్టగా ఈ కార్యక్రమాలను సిఐ సురేష్ కుమార్ గారు ఆధ్వర్యం వహించారు హెల్మెట్ ప్రాణాలను రక్షించే కీలక సాధనమని ప్రజలకు వివరిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో హెల్మెట్ ధరింపు ఎంత ముఖ్యమో వివరించారు ప్రజలకు ముఖ్యాంశాలు హెల్మెట్ ధరించడం మీతో పాటు మీ టు కుటుంబాలు రక్షించుకోండి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు అదే విధంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అదనపు చర్యగా. ఇకపై ఈ నెల 15 వతేది నుండి చంద్రగిరి మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించి వస్తేనే పెట్రోల్ అందజేయబడుతుంది అని సూచనలు జారీ చేసినట్లు తెలిపారు ప్రజలందరూ స్వీయ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తూ రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు

# తిరుపతిలో సఖి వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 12 :** తిరుపతిలో మహిళల భద్రత మరియు సంక్షేమమే ధ్యేయంగా తిరుపతిలో నూతనంగా నిర్మించనున్న "సఖి వన్ స్టాప్ సెంటర్" భవన నిర్మాణానికి నేడు తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలవడానికి వారికి అవసరమైన న్యాయ వైద్య మరియు కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కింద అందించడానికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు మహిళా సాధికారత మరియు రక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాకాధికారిణి వసంత బాయి పి ఆర్ ఈ ఈ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణమంజరి నోడల్ ఆఫీసర్ వాసంతి మరియు వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సుజాత తదితరులు పాల్గొన్నారు

# ఇండిగో సంక్షోభం.. ప్రపంచీకరణ, గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు

ఇటీవల ఇండిగో విమానాల సంఘటన భారతదేశంలో ప్రపంచీకరణ, పెట్టుబడిదారీ వర్గం పాలక వ్యవస్థల పనితీరుపై అనేక ప్రశ్నలను మరోసారి లేవనెత్తింది. గత దశాబ్దాలలో ప్రయాణీకులు ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదు. లగేజీ కౌంటర్లలో లగేజీని అప్పగించిన తర్వాత కూడా ఫ్లైట్లు రద్దు కావడం, ఆపై ప్రయాణీకు లకు తమ లగేజీ దొరక్కపోవడం లాంటి సంఘటనలు ప్రజలకు నోట్ల రద్దు నాటి అస్తవ్యస్తతను మరోసారి గుర్తు చేశాయి. ఎక్కడి వారు అక్కడే గప్‌చుప్ అయ్యే పరిస్థితి దాపురించింది. ఇది కేవలం ఒక్క విమాన సంస్థ వైఫల్యం అని గానీ, ప్రస్తుత పాలకవర్గం గత విధానాలపై నింద వేసి తప్పించుకు నేంత తేలికైన సమస్య కాదు. ఒక్క నవంబర్‌లోనే దాదాపు 900 కంటే ఎక్కువ విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఆ తర్వాత డిసెంబర్ 6న 1600 ఫ్లైట్లు, డిసెంబర్ 7న 850 ఫ్లైట్లను రద్దు చేయడం చూస్తే, ఇంతటి అధిక స్థాయిలో సర్వీస్ లోపాలు, నియంత్రణలో వైఫల్యాలు భారత ప్రజలు గతంలో ఎప్పుడూ విన్నది లేదు.

రైల్వేల వైఫల్యంతో.. ఇండిగోకి స్వర్ణయుగం!

సాధారణ ప్రజలు, మధ్యతరగతి ఇప్పటికే భారతీయ రైల్వేలపై ఆశలు వదులుకున్నారు. గత బాలసోర్ రైలు సంఘటన గాయం ఇంకా ప్రజల జ్ఞాపకాల నుండి చెరిగి పోలేదు. రైల్వే సేవలలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత దిగువ స్థాయిలో ఉన్నాయనేది ప్రయాణీకులందరికీ అనుభ వమే. ఒక్కొక్క సేవను కార్పొరేట్ కాంట్రాక్టుల గుప్పెట్లో పెట్టిన తర్వాత రైల్వే సేవలు మరింత దారుణంగా మారి పోయాయి. రైలు బోగీల్లో కంపుకొట్టే దుర్గంధాన్ని భరించక తప్పని పరిస్థితి. దానికి తోడు గంటల కొద్దీ రైళ్ల ఆలస్యం వర్ణనాతీతం. తక్కువ జీతాలు తెచ్చుకునే కార్మికులకు రైల్వే తప్ప మరో మార్గం లేదు.. ఈ విపత్కర సంధి దశలో మధ్యతరగతి ప్రజలు, కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చి అయినా సరే, విమాన సేవల్ని కొనుగోలు చేయాలని ఆశించారు. ఒకప్పుడు ధనిక వర్గానికి మాత్రమే పరిమితమైన విమాన ప్రయాణాన్ని, ఇండిగో వంటి కంపెనీలు చవకగా అందించడంతో, రైల్వేలపై అసంతృప్తితో ఉన్న మధ్యతరగతి వర్గం విమానాలపై ఆధారపడటం మొదలుపెట్టింది. సరిగ్గా ఇదే సమయంలో, ఇలాంటి వర్గంతో భారతదేశంలో వ్యాపారం చేసి భారీ లాభాలను ఆర్జించవచ్చని భావించిన ఇండిగోకు మార్గం సుగమం అయింది. ఈ రెండు అంశాలు కలసి ఇండిగోకు గోల్డెన్ ఏజ్‌ను అందించాయి..

ప్రపంచీకరణ, గుత్తాధిపత్యం..

?1990లో ప్రారంభమైన ప్రపంచీకరణతో, పాలకవర్గాలు దేశ ఆర్థిక విధానాలను పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మార్చడం మొదలుపెట్టాయి. ఇటీవల అది వేగం అందుకుంది. ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగించిందనే చర్చ కొనసాగుతుంది. అయితే ఎల్ఐసీ ఆ విమర్శను తిప్పి కొట్టినప్పటికీ, ప్రజల మెదళ్లలో సందేహాలు లేకపోలేదు. జియో ఉచిత సేవలతో టెలిఫోన్ రంగం ఒకటి రెండు సంస్థల చేతుల్లోకి వెళ్లినట్టుగానే, 'పెద్ద చేప చిన్న చేపను తినేసే' గుత్తాధిపత్యం ప్రతి రంగంలోనూ మొదలైంది. చివరకు లేబర్ కోడ్‌లలో మార్పులతో మొత్తం పారిశ్రామిక వాతావరణం కూడా పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మారబోతోంది. శ్రమ దోపిడీ ఏ స్థాయిలో కొనసాగించినా సరే, శ్రామికుడిని 12 గంటలు పని స్థలాల్లో పనిచేయించినా సరే సమ్మెలను అంగీకరించేది లేదనే పరిస్థితి మెల్లమెల్లగా శిలాశాసనం కాబోతుందా? అనే ప్రశ్న కార్మికుల్లో మెదులుతూనే ఉంది..

పైలట్లకు విరామం లేకుండా విధులు...

నేడు విమాన సేవల్లో దాదాపు 60 శాతం మార్కెట్‌ను ఒక్క ఇండిగో ఆక్రమించింది. విరామం లేకుండా రైళ్లను నడిపే పైలట్ల మాదిరిగానే, లాభాల వేటలో విమాన సర్వీస్‌ల లో కూడా పైలట్లకు సరైన విరామం కలిగించకుండా కార్పొరేట్లు సేవలందిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రభుత్వ సంస్థలు పైలట్లకు సరైన విరామం కలిగించడానికీ, ఇతర సేవల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు చేయడానికీ ప్రయత్నించడం హర్షించదగ్గ విషయం. అయితే, ఈ మార్పులకై కంపెనీలకు సంవత్సరం కంటే ఎక్కువ సమయం ఇచ్చినప్పటికీ, వారు ఆ సర్వీసులను అందించలేకపోవడం, దాంతో పాటు బుకింగ్‌లను తీసుకుంటూ

# కొత్త భారత్ టాక్సీ యాప్.. ఓలా, ఉబర్‌లతో పోటీ.. ప్రత్యేకతలు ఇవే!




ఈ యాప్ అన్ని రకాల వాహనాలు.. స్కూటర్లు, బైక్‌లు, ఆటోలు, క్యాబ్‌లు ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తుంది. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా వాహనాన్ని ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. భారత్ టాక్సీ యాప్‌ను భారతదేశంలోని అనేక ప్రధాన సహకార సంస్థలు, భారతదేశంలో క్యాబ్ బుకింగ్ మార్కెట్ ఎక్కువగా ఓలా, ఉబర్‌ల నియంత్రణలో ఉంది. కానీ ఇది గణనీయంగా మారబోతోంది. దేశంలో మొదటిసారిగా పూర్తిగా డ్రైవర్ యాజమాన్యంలో ఉండే యాప్ ప్రారంభించబడుతోంది. ఈ యాప్ పేరు భారత్ టాక్సీ. అలాగే ఇది డ్రైవర్లకు అధిక ఆదాయాలు, ఎక్కువ హక్కులు, పూర్తి పారదర్శకతను అందిస్తుందని ప్రభుత్వం పార్లమెంటులో పేర్కొంది. ప్రారంభించిన తర్వాత ఈ యాప్ దేశవ్యాప్తంగా ఓలా, ఉబర్‌లతో నేరుగా పోటీపడుతుంది. భారత్ టాక్సీని ప్రభుత్వ శాఖ వాటా లేని బహుళ-రాష్ట్ర సహకార సంస్థ సహకర్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. ఈ యాప్ ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది డ్రైవర్ల స్వంతం అవుతుంది. డ్రైవర్లు తమ మొత్తం ఆదాయాన్ని ఉంచుకోగలుగుతారు. ఎటువంటి కమీషన్లు లేదా మీకు తెలియకుండా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. వారు ప్రతి సంవత్సరం లాభాల వాటా, డివిడెండ్ కూడా అందుకుంటారు. ఇప్పటివరకు ఢిల్లీ, సౌరాష్ట్రలోని 51,000 కంటే ఎక్కువ మంది డ్రైవర్లు ఈ యాప్‌లో చేరారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద డ్రైవర్-యాజమాన్య ప్లాట్‌ఫామ్‌గా మారింది.

### ఢిల్లీ, గుజరాత్‌లలో సాఫ్ట్ లాంచ్ ఇప్పటికే ప్రారంభమైంది:

భారత్ టాక్సీ యాప్ డిసెంబర్ 2, 2025 నుండి ఢిల్లీ, గుజరాత్‌లలో సాఫ్ట్-లాంచ్ అయ్యింది. ఈ యాప్ ప్రస్తుతం ఆండ్రాయిడ్‌లో అందుబాటులో ఉంది. త్వరలో %ఱూూ% వెర్షన్ కూడా రానుంది. ఈ యాప్ స్కూటర్లు, బైక్‌లు, ఆటోలు, టాక్సీలు, కార్లను ఒకే ప్లాట్‌ఫామ్‌పై కనెక్ట్ చేస్తుంది.

### భారత్ టాక్సీ యాప్‌లో ప్రత్యేకత ఏమిటి?

భారత్ టాక్సీ యాప్ సులభంగా, సురక్షితంగా, పారదర్శకంగా ఉండేలా రూపొందించింది. ఇది సరళమైన ఇంటర్‌ఫేస్, బుకింగ్ రైడ్‌ల కోసం తక్కువ దశలు, వేగవంతమైన సేవను అందిస్తుంది. వినియోగదారులకు ఇబ్బంది లేని ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది.

### ఛార్జీలు, ట్రాకింగ్‌లో పూర్తి పారదర్శకత:

ఈ యాప్ నిజమైన ఛార్జీలను ప్రదర్శిస్తుంది. ఎటువంటి దాచిన ఛార్జీలను కలిగి ఉండదు. ప్రయాణికులకు ప్రత్యక్ష ట్రాకింగ్ లభిస్తుంది. ఈ యాప్ సులభంగా ఉపయోగించడానికి బహుళ భాషలలో అందుబాటులో ఉంటుంది. భారత్ టాక్సీ డ్రైవర్లు, ప్రయాణికులకు 24ఐ7 సహాయాన్ని అందిస్తుంది. ఢిల్లీ పోలీసుల సహకారంతో భద్రతా లక్షణాలను అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి డ్రైవర్‌ను పూర్తిగా పరిశీలిస్తారు.

ఏ వాహనాలు అందుబాటులో ఉంటాయి?

ఈ యాప్ అన్ని రకాల వాహనాలు.. స్కూటర్లు, బైక్‌లు, ఆటోలు, క్యాబ్‌లు ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తుంది. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా వాహనాన్ని ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. భారత్ టాక్సీ యాప్‌ను భారతదేశంలోని అనేక ప్రధాన సహకార సంస్థలు, IFFCO, NCDC, AMUL (GCMMF), NABARD, NDDB, NCEL, KRIBHCO, Sahkar Bharati వంటి సంస్థలు మద్దతు ఇస్తున్నాయి. ఈ యాప్‌లో ప్రభుత్వ పెట్టుబడి లేదు. మొత్తం


# కేవలం రూ.436తో రూ.2 లక్షల బీమా.. కేంద్రం అదిరిపోయే స్కీమ్.. ఇలా దరఖాస్తు చేసుకోండి!




ఈ పథకం మరొక లక్షణం 'ఆటో-డెబిట్' వ్యవస్థ. ఇది వినియోగదారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రీమియం చెల్లించడానికి మీరు ప్రతి సంవత్సరం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. లేదా లైన్‌లో నిలబడాల్సిన అవసరం లేదు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన' దేశంలోని సామాన్య పౌరులకు నిజమైన భద్రతా కవచంగా మారుతోంది. నేటి కాలంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరచాలని కోరుకుంటారు. కానీ చాలా మంది ఖరీదైన బీమా ప్రీమియం కారణంగా వెనుకంజ వేస్తున్నారు. అటువంటి సమయంలో మోడీ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరంలా మారింది. మీరు మీ కుటుంబానికి చాలా తక్కువ ఖర్చుతో గొప్ప ఆర్థిక భద్రతను అందించాలనుకుంటే ఈ పథకం ఉత్తమ ఎంపిక. సంవత్సరానికి కేవలం రూ.436 నామమాత్రపు ప్రీమియంతో ప్రభుత్వం మీకు రూ.2 లక్షల జీవిత బీమా రక్షణను అందిస్తుంది. ఇది అత్యవసర సమయాల్లో కుటుంబానికి గొప్ప మద్దతును అందిస్తుంది. దేశంలోని అత్యంత దుర్బల వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఆదాయం తక్కువగా ఉండి ఖరీదైన ప్రైవేట్ బీమా పాలసీలను కొనుగోలు చేయలేని కుటుంబాల కోసం ఈ పథకం ప్రత్యేకంగా రూపొందించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనేది స్వచ్ఛమైన టర్మ్ బీమా పథకం. దీనిని ఇప్పటివరకు దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ఇంటి యజమాని లేదా కుటుంబ యజమాని అకాల మరణిస్తే వెనుకబడిన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదు. ఈ పథకం అతిపెద్ద లక్షణం దాని చాలా తక్కువ, సరసమైన ప్రీమియం. మీరు మొత్తం సంవత్సరానికి రూ.436 మాత్రమే చెల్లించాలి. దీనిని రోజుకు లెక్కిస్తే రూ.1.20 కంటే తక్కువ. ఇంత తక్కువ మొత్తానికి మీకు రూ.2 లక్షల వార్షిక జీవిత బీమా కవర్ లభిస్తుంది. పాలసీదారుడు ఏదైనా కారణం వల్ల మరణిస్తే అతని నామినీ (వారసుడు)కి ప్రభుత్వం రూ.2 లక్షల తక్షణ సహాయం చెల్లిస్తుంది. ఈ మొత్తం కష్ట సమయాల్లో కుటుంబానికి పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. ఈ పథకాన్ని గరిష్టంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం అర్హత నియమాలను సులభంగా ఉన్నాయి. 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఏ వ్యక్తి అయినా ఈ పథకం ప్రయోజనాన్ని పొందవచ్చు. దీని కోసం మీరు పోస్టాఫీసులో లేదా ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతాను కలిగి ఉండటం తప్పనిసరి. ఈ పథకంలో చేరడానికి ఎటువంటి వైద్య పరీక్షలు అవసరం లేదు. మీరు ఒక సాధారణ సమ్మతి పత్రాన్ని నింపడం ద్వారా ఈ రక్షణ కవర్‌ను పొందవచ్చు. ఈ పథకం మరొక లక్షణం 'ఆటో-డెబిట్' వ్యవస్థ. ఇది వినియోగదారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రీమియం చెల్లించడానికి మీరు ప్రతి సంవత్సరం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. లేదా లైన్‌లో నిలబడాల్సిన అవసరం లేదు. మీరు ఫారమ్‌ను పూరించి ఆటో-డెబిట్‌ను అనుమతించిన తర్వాత ప్రతి సంవత్సరం మే 31కి ముందు మీ బ్యాంక్ ఖాతా నుండి రూ.436 స్వయంచాలకంగా కట్ అవుతుంది. అయితే ఏడాదికి స్కీమ్ రెన్యూవల్ అయ్యే సమయంలో మీ బ్యాంకు అకౌంట్‌లో ఈ మొత్తాన్ని ఉంచడం తప్పనిసరి అని గుర్తించుకోండి. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో చేరే ప్రక్రియ కూడా చాలా సులభం, పారదర్శకంగా ఉంటుంది. మీరు మీకు ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్లి సూచించిన ఫారమ్‌ను పూరించవచ్చు. ఇది కాకుండా ఇప్పుడు చాలా బ్యాంకులు నెట్ బ్యాంకింగ్, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నాయి. దరఖాస్తు చేసుకునేటప్పుడు మీరు ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు ( ప్రూఫ్), బ్యాంక్ పాస్‌బుక్, నామినీ వివరాలను తీసుకెళ్లాలి. మీ మొబైల్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడం కూడా అవసరం అంతిమంగా ఈ పథకం కేవలం భీమా మాత్రమే కాదు, మీ కుటుంబం పట్ల మీ బాధ్యతకు చిహ్నం. సంవత్సరానికి కేవలం రూ.436 మొత్తాన్ని ఆదా చేయడం ద్వారా మీరు మీ కుటుంబానికి రూ.2 లక్షల రక్షణ కల్పించవచ్చు. మీరు ఇంకా ఈ పథకంలో చేరకపోతే ఈరోజే మీ బ్యాంకును సంప్రదించి మీ కుటుంబ భవిష్యత్తును భద్రపరచండి. ఈ చిన్న నిర్ణయం భవిష్యత్తులో పెద్ద ఇబ్బందుల నుండి మిమ్మల్ని కాపాడుతుంది.

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయా..? పుతిన్ భారత పర్యటన వేళ కీలక పరిణామాలు..






రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. ఈ పర్యటన నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలు, భారత్‌కు చమురు రాయితీలు, డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీ వాడకం వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. అమెరికా ఆంక్షలు, సుంకాల మధ్య ఈ పర్యటన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటన నేపథ్యంలో అనేక కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా సహా యూరోపియన్ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. కాగా పుతిన్ పర్యటన నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర 0.21శాతం తగ్గి బ్యారెల్‌కు 62.32 డాలర్ల వద్ద ఉండగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఆయిల్ 0.20శాతం తగ్గి బ్యారెల్‌కు 58.52 డాలర్ల వద్ద ఉంది. గత కొన్ని రోజులుగా క్రూడ్ ధర 1.2శాతం తగ్గింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య త్వరలో శాంతి చర్చలు ప్రారంభమయ్యే అవకాశం ఉందనే వార్తలతో ప్రపంచ అస్థిరత తగ్గుతుందని భావించి, పెట్టుబడిదారులు చమురు కొనుగోలును నిలిపివేశారు.

### భారత్‌కు రష్యా రాయితీలు?

భారతదేశంతో తమ స్నేహాన్ని బలోపేతం చేసుకోవడానికి, రష్యా ముడి చమురు ఎగుమతుల్లో మరిన్ని రాయితీలు ఇచ్చే అవకాశం ఉంది. దీని కారణంగా, భారత్ మరింత తక్కువ ధరకు ముడి చమురును పొందే అవకాశం ఉంది. దీని ప్రభావం దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల్లో తగ్గుదల రూపంలో కనిపించవచ్చు. అయితే భారత్ ఇప్పటికే రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను తగ్గించినట్లు వార్తలు వెలువడటం ఈ పర్యటన ముందు గమనార్హం.

### శాంతి చర్చలపై పుతిన్ ప్రకటన?

రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రక్రియపై పుతిన్ తన భారత పర్యటన సందర్భంగా పెద్ద ప్రకటన చేస్తారని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. బుధవారం పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాన ప్రతినిధులు దాదాపు ఐదు గంటల పాటు చర్చలు జరిపారు. అయితే శాంతి ప్రక్రియపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు. రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరితే, ప్రపంచ అస్థిరత తగ్గి, ముడి చమురు ధరలు మరింత పడిపోతాయని భావిస్తున్నారు.

### డాలర్‌కు ప్రత్యామ్నాయంపై చర్చ

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దని అమెరికా నిరంతరం భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. డాలర్, రూపాయి మధ్య మారకపు రేటులో వ్యత్యాసం భారతీయ కొనుగోలుదారులను ప్రభావితం చేస్తోంది. గతంలో భారత్ డాలర్లకు బదులుగా రియాల్స్, చైనా కరెన్సీలను ఉపయోగించింది. ఇప్పుడు చమురు కొనుగోలు చేయడానికి డాలర్లు, చైనా కరెన్సీ, రియాల్స్ కాకుండా ఇతర కరెన్సీలను ఉపయోగించడానికి ఇరు దేశాలు ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.

### అమెరికా సుంకం ప్రభావం

ఏప్రిల్ 2022 నుండి జూన్ 2025 వరకు రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ 17 బిలియన్ డాలర్లు ఆదా చేసింది. అయితే ఈ కొనుగోళ్ల కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ ఎగుమతులపై భారీగా సుంకాలు విధించారు. ఈ అదనపు సుంకాల వల్ల భారత ఎగుమతులకు దాదాపు 37 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా. దీని ఫలితంగా దేశ జీడీపీ వృద్ధి రేటు 1 శాతం తగ్గే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. పుతిన్ పర్యటనలో ముడి చమురు సరఫరా, కరెన్సీ మార్పిడి, రక్షణ రంగ సహకారం వంటి అంశాలపై కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది.

# మారుతి జిమ్నీ కోసం ఐదు సంవత్సరాల రుణానికి నెలవారీ EMI ఎంత?




మీరు వాహనాన్ని రుణంపై కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ప్రారంభంలో చిన్న డౌన్ పేమెంట్ చేయాలి. అలాగే మిగిలిన మొత్తం ఈఎంఐలుగా మారుతుంది. వీటిని మీరు రుణ వ్యవధి అంతటా నెలవారీగా చెల్లించవచ్చు. మారుతి సుజుకి జిమ్నీలో అత్యధికంగా.. మారుతి జిమ్నీ ఒక విలాసవంతమైన 5-సీట్ల ఆఫ్-రోడ్ %ాఖఌ%. ఈ మారుతి సుజుకి కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.12.32 లక్షల నుండి ప్రారంభమై రూ.14.45 లక్షల వరకు ఉంటుంది. ఈ ఆఫ్-రోడ్ ఎస్‌యూవీని కొనుగోలు చేయడానికి ఒకేసారి పూర్తి చెల్లింపు చేయవలసిన అవసరం లేదు. మీరు వాహనాన్ని రుణంపై కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ప్రారంభంలో చిన్న డౌన్ పేమెంట్ చేయాలి. అలాగే మిగిలిన మొత్తం ఈఎంఐలుగా మారుతుంది. వీటిని మీరు రుణ వ్యవధి అంతటా నెలవారీగా చెల్లించవచ్చు.

### 5 సంవత్సరాల రుణానికి ఎంత %జువీ×% చెల్లించాలి?

మారుతి సుజుకి జిమ్నీలో అత్యధికంగా అమ్ముడైన మోడల్ ఆల్ఫా (పెట్రోల్). ఈ మోడల్ ధర రూ.13.23 లక్షలు. మీరు ఈ జిమ్నీ మోడల్‌ను కొనుగోలు చేయడానికి ఐదు సంవత్సరాల రుణం తీసుకుంటే 9% వడ్డీ రేటుతో మీరు నెలకు సుమారు రూ.24,700 %జువీ×% చెల్లించాలి. లోన్ తీసుకున్న తర్వాత వచ్చే 60 నెలల పాటు ఈ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. మీరు ప్రతి నెలా రూ.30,000 వరకు %జువీ×%లు చెల్లించగలిగితే మీరు ఈ రుణాన్ని నాలుగు సంవత్సరాలలో కూడా పూర్తి చేయవచ్చు. ఈ మారుతి కారు కోసం నాలుగు సంవత్సరాల రుణానికి నెలవారీ %జువీ×% చెల్లింపు 9 శాతం వడ్డీతో రూ.29,700 చెల్లించాలి. మీరు జిమ్నీని కొనడానికి తక్కువ %జువీ×% మొత్తాన్ని చెల్లించాలనుకుంటే, మీరు 9 శాతం వడ్డీ రేటుతో ప్రతి నెలా దాదాపు రూ. 21,500 వాయిదాను డిపాజిట్ చేయాలి. మీరు మారుతి జిమ్నీని కొనడానికి ఏడు సంవత్సరాలు రుణం తీసుకుంటే, రుణం తీసుకున్న తర్వాత మీరు 84 నెలల పాటు ప్రతి నెలా దాదాపు రూ. 19,200 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. మారుతి జిమ్నీ లేదా మరేదైనా కారు కోసం రుణం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవడం ముఖ్యం. కార్ కంపెనీలు, బ్యాంకుల మధ్య వేర్వేరు పాలసీల కారణంగా మొత్తం, గణాంకాలు మారవచ్చని గుర్తించకోండి. ఎందుకంటే వడ్డీ రేట్లలో మార్పులు, కారు ధరలో మార్పు తదితర కారణంగా మీరు చెల్లించే నెలవారి మొత్తం పెరగవచ్చు.. లేదా తగ్గవచ్చు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎలోన్ మస్క్.. ఇందులో ఎవరికి ఎక్కువ సంపద ఉంది?



పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్ట్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్‌లో 5 మిలియన్ల.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సంబంధించి వార్తల్లో నిలిచారు. ఇంతలో ఎలోన్ మస్క్ ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. అందుకే మీరు వ్లాదిమిర్ పుతిన్ ధనవంతుడా లేక టెస్లా యజమాని ఎలోన్ మస్క్ అనే డౌట్ రావచ్చు. ఎవరి దగ్గర ఎక్కువ సంపద ఉందో తెలుసుకుందాం.

### ఎలోన్ మస్క్ సంపద

ముందుగా ఎలోన్ మస్క్ సంపద గురించి తెలుసుకుందాం. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. ఎలోన్ మస్క్ నికర ఆస్తుల విలువ దాదాపు %వి%500 బిలియన్లు (సుమారు రూ. 45 లక్షల కోట్లు). టెస్లాతో సహా ఏడు కంపెనీలకు ఎలోన్ మస్క్ సహ వ్యవస్థాపకుడు. టెస్లాతో పాటు మస్క్ రాకెట్ తయారీ సంస్థ స్పేస్‌ఎక్స్‌ను కూడా కలిగి ఉన్నారు. ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ వ్యవస్థాపకుడు. నికర విలువ పరంగా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. అయితే పుతిన్ అపారమైన సంపద కలిగి ఉన్నారని, ఆయన కంటే కూడా ధనవంతుడని మస్క్ స్వయంగా చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే పుతిన్ ఎంత సంపద కలిగి ఉన్నారో తెలుసుకుందాం. ది వీక్ ప్రకారం.. రష్యన్ అధ్యక్షుడి వార్షిక ఆదాయం కేవలం %వి%140,000 (సుమారు రూ.12.6 మిలియన్లు). అతని ఆస్తులలో 800 చదరపు అడుగుల చిన్న అపార్ట్‌మెంట్, ఒక ట్రైలర్, మూడు కార్లు ఉన్నాయి. అయితే, కథ మరొక వైపు చాలా దిగ్భ్రాంతికరంగా ఉంది. ఆర్థిక దిగ్గజం, రష్యాలో ప్రధాన పెట్టుబడిదారుడు బిల్ బ్రౌడర్ పుతిన్ నిజమైన నికర ఆస్తుల విలువ దాదాపు %వి%200 బిలియన్లు (సుమారు రూ.18,000 బిలియన్లు) ఉండవచ్చని పేర్కొన్నారు. బ్రౌడర్ ప్రకారం.. 2003లో రష్యన్ బిలియనీర్ మిఖాయిల్ ఖోడోర్కోవ్స్కీ జైలు పాలైనప్పుడు పుతిన్ అపారమైన సంపద పేరుకుపోవడం ప్రారంభమైంది.

### 7 వేల కార్ల యజమాని:

పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్ట్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్‌లో 5 మిలియన్ల రూపాయల విలువైన బంగారు టాయిలెట్ ఉందని చెబుతారు. ఇంకా పుతిన్ ఖరీదైన గడియారాల సంపదను కూడా కలిగి ఉన్నారు. అతని గడియారాల సేకరణ విలువ 50 మిలియన్ రూపాయలు. పుతిన్ వద్ద 7 బిలియన్ రూపాయల విలువైన సూపర్‌యాచ్ట్ ఉంది. అయితే ఎక్కువగా చర్చలో ఉన్న ఆస్తి నల్ల సముద్రం తీరంలో ఉన్న పుతిన్ రహస్య భవనం. దీని విలువ 100 బిలియన్ రూపాయలు అని నివేదికలు చెబుతున్నాయి.

# వారిని గుర్తించాం.. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్‌పై కేంద్రం కీలక ప్రకటన..!




ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా.. భారతదేశంలో లక్షలాది మంది ప్రజలు క్లెయిమ్ చేయని డిపాజిట్స్ ఎన్నో ఉన్నాయి. ఇప్పటికే ఆ డబ్బులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. క్లెయిమ్ చేయని డిపాజిట్స్‌ను కూడా వారి కుటుంబాలు తెలుసుకోలేకపోయాయి.వారి కుటుంబాలు కూడా వాటిని తెలుసుకోలేరు. పాత బ్యాంకు ఖాతాలు, మరచిపోయిన లు, మూసివేసిన ఖాతాలు, మెచ్యూరిటీ డిపాజిట్లు, పాత షేర్లు కలిపి, బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో క్లెయిమ్ చేయని మొత్తం సుమారు 67,000 కోట్లు (సుమారు 67 బిలియన్లు). కానీ ఇప్పుడు ప్రభుత్వం, ఆర్బీఐ ఈ క్లెయిమ్ చేయని మొత్తాన్ని దాని నిజమైన యజమానులకు తిరిగి ఇవ్వడానికి ఒక ప్రధాన ప్రచారాన్ని ప్రారంభించాయి. ఇప్పటివరకు ఈ క్లెయిమ్ చేయని మొత్తంలో రూ.10,000 కోట్లకు పైగా (సుమారు 10 బిలియన్లు) దాని నిజమైన యజమానులకు తిరిగి అందించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. గత మూడు సంవత్సరాలలో బ్యాంకులు రూ.10,297 కోట్లను చాలా కాలంగా మరచిపోయిన లేదా నిష్క్రియాత్మక ఖాతాల్లో ఉన్న వ్యక్తులకు తిరిగి ఇచ్చాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు . ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 2025 వరకు, 3.3 మిలియన్లకు పైగా నిలిచిపోయిన ఖాతాలు తిరిగి యాక్టివ్ చేసినట్లు తెలిపారు. క్లెయిమ్ చేయని డిపాజిట్లలో రూ.10,297 కోట్ల మొత్తాన్ని నిజమైన యజమానులకు లేదా వారి వారసులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు.

**ప్రభుత్వ ప్రచారం: 'మీ డబ్బు, మీ హక్కు'**

2025 అక్టోబర్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా ఇతర ఆర్థిక సంస్థలలో ఉన్న క్లెయిమ్ చేయని డబ్బును ఎలా తిరిగి పొందాలో ప్రజలకు తెలియజేస్తుంది. అదనంగా క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లను కనుగొని క్లెయిమ్ చేసే ప్రక్రియను సులభతరం చేయడానికి ఆర్బీఐ ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**ఏ డబ్బును 'క్లెయిమ్ చేయనిది'గా పరిగణిస్తారు?**

ఒక ఖాతాలో 10 సంవత్సరాలుగా ఎటువంటి కార్యకలాపాలు జరగకపోతే, బ్యాంకులు దానిని "అన్‌క్లెయిమ్డ్"గా పరిగణిస్తాయి. అటువంటి ఖాతాలలో పొదుపు ఖాతాలు, కరెంట్ ఖాతాలు, %ఖీణ%లు, ఉపసంహరించుకోని మెచ్యూరిటీ డిపాజిట్లు ఉన్నాయి.

# ఆటకే అందం తెచ్చిన ఆటగాడు మెస్సీ.. ఒళ్లు గగుర్పొడిచే ప్రస్థానం



ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. అతను సాధించిన రికార్డులు చెప్పుకోవడానికే రోజులు పడుతుంది. ఆధునిక ఫుట్‌బాల్‌లో అతనొక ప్రత్యేకమైన క్రీడాకారుడు. అంతర్జాతీయ వేదికల మీదనే కాకుండా.. క్లబ్ మ్యాచులలో కూడా ఎన్నో అసాధారణ ఘనతలు సాధించి ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా గుర్తింపు సంపాదించుకున్నాడు. రేపు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ.. మెస్సీఫుట్‌బాల్ మ్యాచ్ కోసం నగరానికి! లియోనల్ మెస్సీ పూర్తి పేరు లియోనల్ ఆండ్రస్ మెస్సీ. 24 జూన్ 1987లో అర్జెంటినాలోని జన్మించాడు. తండ్రిపేరు జార్జ్ మెస్సీ, తల్లి మారియా. చిన్నప్పటినుంచే మెస్సీకి క్రీడలపై ఆసక్తి చూపేవాడు. మెస్సీని ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా తీర్చి దిద్దడంలో అతనని అమ్మమ్మ పాత్ర కీలకం. మెస్సీ శిక్షణకు, మ్యాచులకు ఆమె తోడుగా వెళ్లడంతో పాటు, డబ్బులు ఇస్తుండేది. మెస్సీ పదకొండు సంవత్సరాల వయసున్నప్పుడు ఆమె మరణించింది. ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోయాడు. ఆ తర్వాత చాలా ప్రమాదకరమైన వ్యాధితో మెస్సీ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సకాలంలో చికిత్స దొరక్క చాలా ఇబ్బందులు పడ్డాడు. కుటుంబమంతా శ్రమించి అతని వైద్యానికి డబ్బులు సమకూర్చేది. దాదాపు చావు అంచులోకి వెళ్లిన మెస్సీకి.. బార్సిలోనాకు చెందిన కోచ్ సాయం చేశాడు. బదులుగా బార్సిలోనా జట్టుకు మెస్సీ ఆడాల్సి ఉంటుందని కండిషన్ పెట్టాడు. దీనికి మెస్సీతో పాటు కుటుంబం మొత్తం అంగీకరించింది. మెస్సీ కోలుకున్న తర్వాత కుటుంబం మొత్తం స్పెయిన్‌కు షిఫ్ట్ అయింది. 2003లో 16 ఏళ్ల వయసులో మెస్సీ తన మొదటి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడారు. మెస్సీ ప్రదర్శనకు అవక్కాయిన సెలక్టర్లు.. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆడే అవకాశం కల్పించారు. 17 ఆగస్టు 2007న మెస్సీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత మెస్సీ ఎప్పుడూ వెనుదిరిగి చూడలేదు. ఒకదాని తర్వాత ఒకటి సాధించుకుంటూ వెళ్లాడు. రికార్డులు సృష్టించాడు. 2012లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డులోనూ చోటు దక్కించుకుంటున్నాడు. 2022 ఫిఫా ప్రపంచ కప్, ఒలింపిక్ స్వర్ణం, అనేక క్లబ్, వ్యక్తిగత ట్రోఫీలు గెలుచుకున్నాడు. ప్రస్తుతం అతన్ని ఫుట్‌బాల్ రారాజుగా క్రీడా లోకం పిలుచుకుంటోంది. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న క్రీడాకారుడు హైదరాబాద్‌కు వస్తుండటం, ఇక్కడ ఓ మ్యాచ్ ఆడుతుండటం అందరినీ ఆకట్టుకుంటోంది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే మెస్సీతో మ్యాచ్ ఆడాలనుకోవడం మెస్సీ గొప్పతనానికి నిదర్శనం. హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా ఈనెల 13న మ్యాచ్ జరుగనుంది. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ ను చూసేందుకు ఫుట్ బాల్ అభిమానులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే టికెట్లు అన్నీ అమ్ముడయ్యాయి. మెస్సీ మ్యాచ్ కోసం పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న వినేశ్ ఫొగాట్



భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ తన రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంది. ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనే తన కలను నేరవేర్చుకునేందుకు మనసు మార్చుకుంటున్నట్లు ఫొగాట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. కాగా 31 ఏళ్ల వినేశ్ ఫోగాట్ పారిస్ ఒలింపిక్స్‌లో తన అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంది. పతకం ఖాయమైన వేళ అనుహ్యంగా ఆమెపై వేటు పడింది. 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో నిర్దేశించిన బరువు కంటే వినేష్ ఫొగాట్ 100 గ్రాములు అధిక బరువు ఉండటంతో ఆమెపై వేటు వేశారు. దీంతో ఆమె తన ఒలింపిక్ కల నేరవేరకుండానే భారత్‌కు తిరిగిచ్చింది. ఆ తర్వాత ఉమ్మడి రజత పతకం ఇవ్వాలని వినేష్ ఫొగాట్.. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్)లో అప్పీల్ చేసింది. అయితే సీఏఎస్ వినేష్ ఫొగాట్ అభ్యర్థనను సీఏఎస్ తోసిపుచ్చడంతో ఆమెకు తీవ్ర నిరాశే ఎదురైంది.ఈ క్రమంలో ఆమె రి సోషల్ మీడియా వేదికగా టైర్మెంట్ ప్రకటిస్తూ అందరికి షాకిచ్చింది. ఆ తర్వాత ఫొగాట్ హర్యానా అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ తరపున పోటీచేసి జులనా నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యునిగా ఎంపికైంది. ఇప్పుడు లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో ఆడేందుకు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది."పారిస్ ఒలింపిక్స్‌తో నా రెజ్లింగ్ జర్నీ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉన్నారు. ఆ ప్రశ్నకు ఇప్పటివరకు నేను సమాధానం చెప్పలేకపోయాను. నేను రెజ్లింగ్ మ్యాట్, ఆ ఒత్తిడి, నా లక్ష్యాల నుంచి కొన్నాళ్లపాటు దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ బరిలోకి దిగాలని అనుకుంటున్నారు. నేను ఇప్పటికీ ఈ క్రీడను(రెజ్లింగ్) ప్రేమిస్తున్నాను" అని రిటైర్మెంట్ యూటర్న్ ప్రకటనలో ఫొగాట్ పేర్కొంది.ం

# తిలక్ పోరాడినా... తప్పని ఓటమి

## రెండో టి20లో భారత్ పరాజయం

## 51 పరుగులతో దక్షిణాఫ్రికా గెలుపు

## క్వింటన్ డికాక్ 90


## ఆదివారం మూడో టి20 మ్యాచ్





తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్ తర్వాతి పోరులో సునాయాసంగా తలవంచింది. పేలవ బౌలింగ్‌తో 22 అదనపు పరుగులు ఇచ్చి మరీ ప్రత్యర్థి భారీ స్కోరుకు కారణమైన జట్టు బ్యాటింగ్‌లోనూ తేలిపోయింది. బ్యాటింగ్‌లో డికాక్ మెరుపులతో పాటు మంచులో కూడా పట్టు తప్పకుండా వేసిన బౌలింగ్‌తో సఫారీలు పైచేయి సాధించారు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒంటరి పోరాటం మినహా ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో టీమిండియాకు పరాజయం తప్పలేదు న్యూ చండీగఢ్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య టి20 సిరీస్ 1-1తో సమమైంది. గురువారం జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90బీ 5 ఫోర్లు, 7 సిక్సులు) త్రుటిలో సెంచరీ చేజార్చుకోగా... చివర్లో డొనొవాన్ ఫెరీరా (16 బంతుల్లో 30 నాటౌట్‌బీ 1 ఫోర్, 3 సిక్సులు) దూకుడుగా ఆడాడు. భారత్ ఏకంగా 22 ఎక్స్‌ట్రాలు ఇవ్వగా, ఇందులో 16 వైడ్లు ఉన్నాయి. అనంతరం భారత్ 19.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (34 బంతుల్లో 62బీ 2 ఫోర్లు, 5 సిక్సులు) అర్ధ సెంచరీ చేయగా, బార్ట్‌మన్‌కు 4 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల మధ్య మూడో టి20 ఆదివారం ధర్మశాలలో జరుగుతుంది. సమష్టి ప్రదర్శన... ఓపెనర్ డికాక్ దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను దూకుడుగా మొదలు పెట్టగా, హెన్‌డ్రిక్స్ (8) విఫలమయ్యాడు.అర్ష్ దీప్ ఓవర్లో 4, 6 కొట్టిన డికాక్ బుమ్రా ఓవర్లో మరో సిక్స్ బాదాడు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 53 పరుగులకు చేరింది. మార్క్‌రమ్ (26 బంతుల్లో 29బీ 1 ఫోర్, 2 సిక్సులు) నెమ్మదిగా ఆడగా, జోరు కొనసాగిస్తూ డికాక్ 26 బంతుల్లోనే (4 ఫోర్లు, 4 సిక్సులతో) అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వరుణ్ ఓవర్లో రెండు సిక్సులు కొట్టిన మార్క్‌రమ్ అదే ఓవర్లో వెనుదిరిగాడు. మరోవైపు అర్ధ సెంచరీ తర్వాత డికాక్ తాను ఆడిన తర్వాతి 19 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టాడు. అయితే సెంచరీకి చేరువైన దశలో కీపర్ జితేశ్ చురుకుదనం కారణంగా డికాక్ దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు. బ్రెవిస్ (14) ఎక్కువ సేపు నిలవలేకపోయినా... ఫెరీరా, మిల్లర్ (12 బంతుల్లో 20 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 1 సిక్స్) భాగస్వామ్యం జట్టుకు భారీ స్కోరును అందించింది. బుమ్రా వేసిన చివరి ఓవర్లో ఫెరీరా రెండు సిక్సర్లు బాదాడు. తొలి 10 ఓవర్లలో 90 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా తర్వాతి 10 ఓవర్లలో 123 పరుగులు రాబట్టింది. ఓపెనర్లు విఫలం... శుబ్‌మన్ గిల్ (0) తాను ఆడిన తొలి బంతికే వెనుదిరగ్గా, 2 సిక్సులు బాదిన అభిషేక్ శర్మ (17) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. సూర్యకుమార్ (5) వైఫల్యాల బాట కొనసాగగా, మూడో స్థానంలో వచ్చిన అక్షర్ పటేల్ (21) పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే ఫోర్, సిక్స్‌తో ఖాతా తెరిచిన తిలక్ ఆ తర్వాత కూడా నాలుగు బంతుల వ్యవధిలో రెండు సిక్సులు బాది ఆధిపత్యం ప్రదర్శించాడు. ఎన్‌గిడి బౌలింగ్‌లో మరో సిక్స్‌తో 27 బంతుల్లో అతని హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 20బీ 1 సిక్స్) ఆశించినంత వేగంగా ఆడలేకపోయాడు. ఆ తర్వాత తిలక్, జితేశ్ శర్మ (17 బంతుల్లో 27బీ 2 ఫోర్లు, 2 సిక్సులు) కలిసి గెలిపించేందుకు పోరాడినా లాభం లేకపోయింది. 14 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన స్థితిలో భారత్ 9 బంతుల వ్యవధిలో 5 పరుగులు మాత్రమే జోడించి చివరి 5 వికెట్లు కోల్పోయింది. సఫారీలు ఒకే ఒక వైడ్ వేయడం విశేషం! స్కోరు వివరాలు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (రనౌట్) 90బీ హెన్‌డ్రిక్స్ (బి) వరుణ్ 8బీ మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) వరుణ్ 29బీ బ్రెవిస్ (సి) తిలక్ (బి) అక్షర్ 14బీ ఫెరీరా (నాటౌట్) 30బీ మిల్లర్ (నాటౌట్) 20బీ ఎక్స్‌ట్రాలు 22బీ మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 213. వికెట్ల పతనం: 1-38, 2-121, 3-156, 4-160. బౌలింగ్:అర్ష్ దీప్ 4-0-54-0, బుమ్రా 4-0-45-0, వరుణ్ 4-0-29-2, అక్షర్ 3-0-27-1, పాండ్యా 3-0-34-0, దూబే 2-0-18-0. భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 17బీ గిల్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) ఎన్‌గిడి 0బీ అక్షర్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 21బీ సూర్యకుమార్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 5బీ తిలక్ (సి) మార్క్‌రమ్ (బి) ఎన్‌గిడి 62బీ పాండ్యా (సి) బ్రెవిస్ (బి) సిపామ్లా 20బీ జితేశ్ (సి) బార్ట్‌మన్ (బి) సిపామ్లా 27బీ దూబే (బి) బార్ట్‌మన్ 1బీఅర్ష్ దీప్ (సి) మిల్లర్ (బి) బార్ట్‌మన్ 4బీ వరుణ్ (సి) మార్క్‌రమ్ (బి) బార్ట్‌మన్ 0బీ బుమ్రా (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 5బీ మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 162. వికెట్ల పతనం: 1-9, 2-19, 3-32, 4-67, 5-118, 6-157, 7-158, 8-162, 9-162, 10-162. బౌలింగ్: ఎన్‌గిడి 3.1-0-26-2, యాన్సెన్ 4-0-25-2, సిపామ్లా 4-0-46-2, ఫెరీరా 1 -0-14-0, బార్ట్‌మన్ 4-0-24-4, లిండే 3-0-23-0.అర్ష్‌దీప్ 13 బంతుల ఓవర్! 6, వైడ్, వైడ్, 0, వైడ్, వైడ్, వైడ్, వైడ్, 1, 2, 1, వైడ్, 1...అర్ష్ దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్లో 13 బంతుల వరుస ఇది! దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ వేసినఅర్ష్ దీప్ ఏకంగా 7 వైడ్‌లు వేశాడు. తొలి బంతిని డికాక్ లాంగాఫ్ మీదుగా భారీ సిక్సర్ బాదగా... మిగతా 5 లీగల్ బంతులను కూడా చక్కగా వేసిన అతను 5 పరుగులే ఇచ్చాడు. అయితే మంచు కారణంగా బంతిపై పట్టుతప్పి అతను వేసిన వైడ్‌లు భారత శిబిరంలో అసహనాన్ని పెంచాయి.

# ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ పోటీలకు సింధు



వచ్చే ఏడాది జరిగే ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు స్టార్ ఆటగాళ్లతో భారత్ సిద్ధమైంది. ఫిబ్రవరి 3 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే భారత పురుషుల, మహిళల జట్లను భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) గురువారం ప్రకటించింది. రెండేళ్లకోసారి జరిగే ఈ పోటీల్లో మహిళల విభాగంలో భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌కాగా... పురుషుల విభాగంలో టీమిండియా రెండుసార్లు కాంస్య పతకాలు సాధించింది. 'ర్యాంకింగ్, ప్రదర్శన, అనుభవం ఆధారంగా జట్లను ఎంపిక చేశాం. మహిళల జట్టును రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు ముందుండి నడిపిస్తుంది' అని 'బాయ్' ఒక ప్రకటనలో తెలిపింది. పురుషుల జట్టులో భారత నంబర్‌వన్, ప్రపంచ 13వ ర్యాంకర్ లక్ష్య సేన్‌తోపాటు ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్, రైజింగ్ స్టార్స్ ఆయుశ్ శెట్టి, హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి ఉన్నారు. భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు: పీవీ సింధు, ఉన్నతి హుడా, తన్వీ శర్మ, రక్షిత శ్రీ, మాళవిక బన్సోద్, ట్రెసా జాలీ, పుల్లెల గాయత్రి, ప్రియా కొంజెంగ్‌బమ్, శ్రుతి మిశ్రా, తనీషా క్రాస్టో. భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు: లక్ష్య సేన్, ఆయుశ్ శెట్టి, కిడాంబి శ్రీకాంత్, ప్రణయ్, తరుణ్ మన్నేపల్లి, సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్, సాయిప్రతీక్, హరిహరన్.

# ప్రొ హాకీ లీగ్ విజేతలకు ఒలింపిక్ బెర్త్

## 2028 ఒలింపిక్స్ అర్హత ప్రక్రియకు ఐఓసీ ఆమోదం




2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే హాకీ జట్లను ఎంపిక చేసే ప్రక్రియను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ) గురువారం వెల్లడించింది. విశ్వక్రీడల్లో పురుషుల, మహిళల విభాగాల్లో 12 జట్ల చొప్పున పోటీ పడనుండగా... ఆతిథ్య జట్టు హోదాలో అమెరికా నేరుగా పాల్గొననుంది. ఇక మిగిలిన 11 జట్లను ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్, ఐదు కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌ల ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ 2025%-26, 2026-%27 సీజన్‌లలో విజేతగా నిలిచిన జట్లు విశ్వక్రీడలకు ఎంపికవుతాయి. ఒకవేళ రెండు సీజన్‌లలో ఒకే జట్టు విజేతగా నిలిస్తే... రెండో సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తుంది. కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్లు కూడా విశ్వక్రీడలకు అర్హత పొందుతాయి. ఒకవేళ కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు అప్పటికే ప్రొ లీగ్ ప్రదర్శన ఆధారంగా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటే... తదుపరి స్థానంలో ఉన్న జట్టుకు ఆ అవకాశం దక్కుతుంది' అని ఎఫ్ఐహెచ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 2028 ఆరంభంలో ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లను సైతం నిర్వహించనున్నారు. ఇందులో పురుషుల, మహిళల విభాగాల్లో 16 జట్ల చొప్పున పాల్గొననున్నాయి. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటాయి.

# సిటీ టీమ్ అంటే దేశంలోని అన్ని టీమ్‌లకు హడల్!

## ఆటకు మన వద్ద ఏమాత్రం లేని ఆదరణ

## ఇక ముందైనా మార్పు వస్తుందా..?

## ప్రతిభను ప్రోత్సహిస్తూ టోర్నీలో నిర్వహిస్తే సాధ్యమే..



ఫుట్‌బాల్ దిగ్గజం, ఆల్‌టైమ్ గ్రేట్ లయోనల్ మెస్సీ మన భాగ్యనగరానికి వస్తున్నాడు. ఈ ప్రకటన వచ్చిన నాటి నుంచి అతడి రాకపై పలు రకాలుగా చర్చ.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సీతో ఆడేందుకు సిద్ధమవుతున్నారు. అతడి ఈవెంట్ కోసం భారీ ధరతో టికెట్లున్నా వెనక్కి తగ్గకుండా అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడిపోతున్నారు. శనివారం జరిగే ఈ షో కోసం టికెట్లన్నీ అమ్ముడుపోవడంతో ఉప్పల్ స్టేడియం హౌస్‌ఫుల్ కావడం ఖాయం. కానీ మెస్సీ మాయ 3 గంటల్లో ముగిసిపోతుంది. ఆ తర్వాత మన వద్ద అసలైన ఫుట్‌బాల్ ఏమిటో కనిపిస్తుంది. ఒక అసాధారణ ఆటగాడిపై అభిమానం ఉండటం సరే కానీ.. మన వద్ద ఆటకు ఏమాత్రం ఆదరణ ఉందనేది ఆసక్తికరం. మెస్సీ షో కారణంగా ఇక్కడ మున్ముందు ఏదైనా మార్పు కనిపిస్తుందా అనేది చర్చనీయాంశం. ఎస్ఏ రహీమ్, నయాముద్దీన్, తులసీదాస్ బలరామ్, పీటర్ తంగరాజ్, షాహిద్ వసీమ్, మొహమ్మద్ హబీబ్, షబ్బీర్ అలీ, జుల్ఫికర్ అలీ.. ఒకరా, ఇద్దరా ఎంతో మంది హైదరాబాద్ దిగ్గజాలు భారత ఫుట్‌బాల్‌ను సుదీర్ఘ కాలం నడిపించారు. 1950వ, 1960వ దశకాల్లో భారత జట్టు మొత్తం హైదరాబాద్ ఆటగాళ్లతోనే కనిపించేది. మన సిటీ పోలీస్ టీమ్ అంటే దేశంలోని ఏ జట్టుకైనా హడల్. సంతోష్ ట్రోఫీ, డ్యురాండ్ కప్, రోవర్స్ కప్.. టోర్నీ ఏదైనా విజేత హైదరాబాద్ జట్టు మాత్రమే. ఒలింపిక్స్ క్రీడల్లో భారత అత్యుత్తమ ప్రదర్శనగా నాలుగో స్థానం 1956 మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో వచ్చింది. ఈ టీమ్‌లో ఎనిమిది మంది హైదరాబాద్ ఆటగాళ్లు ఉండటం విశేషం. మొత్తంగా 1948 నుంచి చూస్తే మన నగరం నుంచి 14 మంది ఒలింపియన్లు, 21 అంతర్జాతీయ ఫుట్‌బాలర్లు, 9 మంది కోచ్‌లు తమ ప్రతిభతో భారత ఫుట్‌బాల్‌పై చెరగని ముద్ర వేశారు. ఇదంతా ఘనమైన గతం. 1980వ దశకంలోకి వచ్చేసరికి ఆటలో ఆ కళ తప్పింది. వేర్వేరు కారణాలతో ఆటగాళ్ల ప్రదర్శన స్థాయి పడిపోతూ వచ్చింది. హైదరాబాద్ పోలీస్ టీమ్ కూడా బలహీనంగా మారిపోవడంతో ఫలితాలు రావడం ఆగిపోయాయి. ఆపై బెంగాల్, కేరళ జట్లు ఆటలో పూర్తిగా ఆధిపత్యం సాధించడం మొదలైంది. వీటికి తోడు గోవాతో పాటు ఈశాన్య రాష్ట్రాలు కూడా బలంగా దూసుకొచ్చాయి. మెలమెల్లగా హైదరాబాద్ ఫుట్‌బాల్ చివరి దశకు వచ్చేసింది. కనీసం ప్రతిభాన్వేషణ లేకపోవడం, టోర్నీల నిర్వహణ జరగకపోవడంతో సహజంగానే ఇక్కడ ఫుట్‌బాల్ మరింతగా దిగజారిపోయింది. 1962లో ఏషియన్ గేమ్స్‌లో ఎస్ఏ రహీమ్ జట్టు ఐఎస్ఎల్‌తో పెరిగిన ఆసక్తి.. దాదాపు రెండు దశాబ్దాల పాటు హైదరాబాద్ నగరంలో ఫుట్‌బాల్ నామ్‌కే వాస్తేగానే నడిచింది. అయితే అదృష్టవశాత్తూ కొత్త తరంలో మళ్లీ ఆటపై కాస్త ఆసక్తి పెరగడంతో పాటు అవకాశాలు రావడం మొదలు పెట్టాయి. ముఖ్యంగా పలు కార్పొరేట్ స్కూల్స్ ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా టీమ్‌లు తయారు చేసి జాతీయ స్థాయి పోటీల్లో బరిలోకి దించడంతో మళ్లీ హైదరాబాద్ పేరు వినిపించడం మొదలైంది. ప్రతిష్టాత్మక ఐ%-%లీగ్‌లో నగరానికి చెందిన 'శ్రీనిధి' దక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ సత్తా చాటుతూ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో హైదరాబాద్ టీమ్ ఉండటం కూడా ఇక్కడి ఆటకు గుర్తింపు తెచ్చింది. ఈ టీమ్‌లో నేరుగా స్థానిక ఆటగాళ్లు లేకపోయినా హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్(హెచ్ఎఫ్‌సీ) ఇక్కడ అందరిలో ఆసక్తిని పెంచడంలో సఫలమైంది. గచ్చిబౌలి స్టేడియంలో ఐఎస్ఎల్ మ్యాచ్‌లకు వచ్చిన ఆదరణే అందుకు నిదర్శనం. దీంతో పాటు పలు ఫుట్‌బాల్ క్లినిక్‌లు, క్యాంప్‌ల ద్వారా హెచ్ఎఫ్‌సీ యువ ఆటగాళ్లకు మంచి అవకాశాలు కల్పించింది. దురదృష్టవశాత్తూ ఆర్థిక పరమైన కారణాలతో ఐఎస్ఎల్‌కు హెచ్ఎఫ్‌సీ దూరమైనా.. అది ఇక్కడ ఉన్నన్నాళ్లు మంచి ప్రభావం చూపగలిగింది. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో భారత జట్టు ప్రైవేట్ క్లబ్‌ల చొరవతో. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఫుట్‌బాల్‌పై తన ఆసక్తిని ప్రదర్శిస్తున్నా గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదు. తెలంగాణ జట్టు జూనియర్ స్థాయిలో విజయం సాధించి వచ్చి సీఎంను కలిసిన తర్వాత ఆయన ఆటను అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఎల్బీ స్టేడియంను ఫుట్‌బాల్‌కు కేంద్రంగా మారుస్తామని చెప్పినా.. మైదానం ఎప్పటిలాగే సౌకర్యాల లేమితో కనిపిస్తోంది. జింఖానా మైదానంలో కూడా చాలా పరిమితంగానే ఆడేందుకు అవకాశం లభిస్తోంది. ఏళ్లుగా టోర్నీల నిర్వహణకు ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. ఇలాంటి స్థితిలో 'శ్రీనిధి' యాజమాన్యం ఆటకు అండగా నిలుస్తోంది. అక్కడి మైదానాల్లో ప్రాక్టీస్, టోర్నీల నిర్వహణతో పాటు కుర్రాళ్లకు అవకాశాలు కల్పిస్తూ ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తోంది. తెలంగాణ ఫుట్‌బాల్ సంఘం సొంత డబ్బులతోనే ఆటను రక్షించే ప్రయత్నం చేస్తుండటం సానుకూల అంశం. పాతబస్తీలోని చారిత్రాత్మక అబ్బాస్ క్లబ్, బొల్లారం క్లబ్‌లతో పాటు కొన్ని పాత క్లబ్‌లు మాత్రమే ఇంకా ఆటను బతికిస్తున్నాయి. దేశంలో ఎక్కడ టోర్నీ జరిగినా తమ జట్లను పంపి ఆయా క్లబ్‌కు ఫుట్‌బాల్‌తో తమ బంధాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం తలచుకుంటే..

## యువ భారత్ బోణీ అదిరింది.. యూఏఈపై

# ఏకంగా 234 రన్స్ తేడాతో విజయం



పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను యువ భారత్ ఘనంగా మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో యూఏఈను చిత్తు చిత్తుగా ఓడించింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(171) భారీ శతకంతో కదం తొక్కిన వేళ భారత జట్టు అండర్-19లో అత్యధిక స్కోరు చేయడమే కాకుండా భారీ విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్‌లో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగ 234 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన యువ భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ ఆయుశ్ మాత్రే(4)త్వరగానే అవుటయ్యాడు. కానీ, కొంతకాలంగా రికార్డుల వేట కొనసాగిస్తున్న వైభవ్ సూర్యవంశీ మరోసారి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. యూఏఈ బౌలర్లను ఊచకోతకోస్తూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 95 బంతుల్లో 171 రన్స్ చేశాడు. అతని తర్వాత ఆరోన్ జార్జ్(69), విహాన్ మల్హోత్రా(69) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో చివరికి భారత్ 50 ఓవర్లలో 433/6 స్కోరు చేసింది. అండర్-19లో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. రేపు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ.. మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం నగరానికి! 2004లో స్కాట్లాండ్‌పై చేసిన స్కోరు(425/3) ఇప్పటివరకు అత్యధికంగా ఉండగా భారత్ 21 ఏళ్ల తర్వాత దాన్ని బద్దలుకొట్టింది. అనంతరం భారత బౌలర్ల ధాటికి యూఏఈ విలవిలలాడిపోయింది. 50 ఓవర్లలో ఆ జట్టు 199/7 స్కోరుకే పరిమితమైంది. ఉద్దిశ్ సురి(78 నాటౌట్), పృథ్వీ(50) రాణించగా..మిగతా వారు క్రీజులో నిలువలేకపోవడంతో యూఏఈ భారీ ఓటమిని మూటగట్టుకుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710